

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 261 | పేజీలు 13 | వెల 4/- | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025




# ప్రతి తెలుగువారికి లోకేష్ అండ!




- నేపాల్ సంక్షోభంలో.. లోకేష్ లీడర్షిప్ ఓ వెలుగు!
- యువనేత స్పందనతో ప్రాణాలు సురక్షితం!
- కష్టం కలిగిన చోటే.. లోకేష్ సహాయం మొదలైంది!
- నేపాల్‌లో చిక్కుకున్న వారందరిని స్వస్థలాలకు చేర్చిన చర్యలు
- తక్షణ స్పందనతో ప్రత్యేక విమానాలు, వాహనాలు ఏర్పాటు
- ఖాట్మాండూ నుంచి 144 మంది.. బీహార్ గుండా 22 మంది.. సిమికోట్ నుంచి 12 మంది రాక
- రెండు రోజులుగా ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి నిరంతర పర్యవేక్షణ
- ఏపి భవన్, విదేశాంగ శాఖ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం
- లోకేష్ క్రైసిస్ మేనేజ్‌మెంట్‌కు జాతీయ స్థాయిలో ప్రశంసలు





*"నేపాల్‌లో ఆందోళనకర పరిస్థితుల్లో చిక్కుకున్న తెలుగు వారిని సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు మంత్రి నారా లోకేష్ చేపట్టిన తక్షణ చర్యలు ప్రశంసలందుకుంటున్నాయి. ఒక నేతలో ఉండాల్సిన స్పష్టత, సమన్వయం, త్వరిత నిర్ణయం – అన్నింటినీ ప్రదర్శిస్తూ, లోకేష్ నాయకత్వం మానవీయ విలువలకు నిదర్శనంగా నిలిచింది. 144 మందిని ఖాట్మాండూ నుంచి, 22 మందిని బీహార్ సరిహద్దు ద్వారా, 12 మందిని సిమికోట్ నుంచి వేర్వేరు మార్గాల్లో స్వస్థలాలకు చేర్చే చర్యలు ఆయన మార్గదర్శకత్వంలో విజయవంతమయ్యాయి. కష్ట సమయంలో 'ప్రతి తెలుగువాడికి మా అండ!' అన్న మాటను చర్యలతో నిరూపించిన లోకేష్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు."*

# సంకల్పం నాది... కార్యాచరణ మీది!


*12 జిల్లాలకు కొత్త కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్*



- విజయాలకు వీధిదీపం కలెక్టర్లు!
- నా టీమ్ మీరే.. ఆల్ ది బెస్ట్!
- మార్పు మీ చేతుల్లోనే.. సీఎం స్పష్టం
- కలెక్టర్లు కాదు, కమాండర్లు కావాలి!
- పారదర్శక పాలనకు కలెక్టర్లే కీలకం
- కష్టం ఉన్న చోటే కలెక్టర్ కనిపించాలి: సీఎం
- అధికారంలో అహంకారం కాదు, ఆచరణ ఉండాలి
- ప్రజలకు అండగా ఉండే నాయకత్వం చూపండి
- ఫలితాలే మీ పర్‌ఫార్మెన్స్‌కి కొలమానం
- స్పందన త్వరగా, సేవ నిష్కల్మషంగా ఇవ్వండి
- పరిశీలన + ప్రగతి = పాజిటివ్ పాలన

## వర్షాలు తక్కువైనా..
# సమృద్ధిగా నీరు

- వర్షాలు తగ్గినా.. రాష్ట్రంలో నీటి సమస్యే లేదు
- ప్రతీ చుక్క నీరు పనికి వచ్చేటట్లు సీఎం ఆదేశాలు
- 2 ఏళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి
- శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులకు వేగం పెంపు
- 38 వేల చెరువుల్లో నీటి నిల్వలపై దృష్టి
- భూగర్భ జలాల పర్యవేక్షణకు సరికొత్త టెక్నాలజీ
- జలవనరుల శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు




" రాష్ట్రంలో నీటి ఎద్దడి ఎక్కడా ఉండకూడదు. మీరు ఎలాంటి ఇబ్బందులు పడకూడదు. వర్షాలు తక్కువగా పడినా, ఎగువ నుంచి వరదలు రాకున్నా – మా ప్రభుత్వం ప్రణాళికతో నీటి భద్రతను కల్పిస్తోంది. ప్రతి చుక్క నీటిని వినియోగించుకుంటూ, చెరువులు, జలాశయాలు నింపుతూ, భూగర్భ జలాలను సంరక్షిస్తూ ముందుకు వెళుతున్నాం. మీ భవిష్యత్తు సాగునీటి భద్రతతో ముడిపడి ఉంది – అందుకే ప్రతి ప్రాజెక్టు, ప్రతి చెరువు, ప్రతి డ్రాప్‌పై మా కళ్లుంటాయి," అని ప్రజలకు హామీ ఇస్తున్నారు."

*– సీఎం చంద్రబాబు నాయుడు*

## వర్షాలు తక్కువైనా...

# సమృద్ధిగా నీరు



- వర్షాలు తగ్గినా.. రాష్ట్రంలో నీటి సమస్యే లేదు
- ప్రతీ చుక్క నీరు పనికి వచ్చేటట్లు సీఎం ఆదేశాలు
- 2 ఏళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి
- శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులకు వేగం పెంపు
- 38 వేల చెరువుల్లో నీటి నిల్వలపై దృష్టి
- భూగర్భ జలాల పర్యవేక్షణకు సరికొత్త టెక్నాలజీ
- జలవనరుల శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబర్ 11(ఎల్లో సింగం):** రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి అనేది తలెత్తకూడదని... అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందని, అయినప్పటికీ ఎక్కడా నీటి సమ్యస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్ధ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల నిల్వలు, నీటి నిర్వహణ, ప్రాజెక్టుల పురోగతి, భూగర్భజలాలు...తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### ప్రస్తుతం 1,031 టీఎంసీల నీటి నిల్వలు

రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా ఇప్పటివరకు 1,031 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని అధికారులు సీఎంకి తెలిపారు. రాష్ట్రంలోని భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరు నిల్వ ఉందని అన్నారు. సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని వివరించారు. ఇందులో శ్రీశైలం సహా మేజర్ ప్రాజెక్టుల్లో 89 శాతం మేర, మీడియం జలాశయాలు 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. సోమశిల, కండలేరు, బ్రహ్మంసాగర్ నింపే విషయంలో సమస్యలను పరిష్కరించాలని సీఎం అన్నారు.

### 38,457 చెరువులు నింపేలా చర్యలు

రాష్ట్రంలో 38,457 చెరువులకు గాను...32,642 చెరువులను ఇంకా పూర్తిగా నింపాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 497 చెరువులకు గాను 51 చెరువులు పూర్తిగా నిండాయని అధికారులు తెలిపారు. అన్ని చెరువులు వీలైనంత త్వరగా నింపగలిగితే హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 89,117 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే రూ.6,518 కోట్ల వ్యయమయ్యే ప్రాధాన్య ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనిద్వారా 2,81,139 ఎకరాలకు కొత్తగా సాగునీరు ఇవ్వడంతో పాటు, 3,38,326 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం సాధ్యపడుతుందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, బొడ్డేపల్లి రాజగోపాల రావు వంశంధార ప్రాజెక్ట్, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్, తారకరామ తీర్థ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్ట్, గాలేరు నగరి సుజల స్రవంతి పనుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. గాలేరు నగరి సుజల స్రవంతి 108 కి.మీ. మేర పూర్తి చేసి కడప వరకు నీటిని తీసుకువెళ్లేలా, పనులు నిలిచిన చోట్ల మళ్లీ టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. రూ.1,686 కోట్లతో చేపట్టిన శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు, ఎస్కేప్ చానల్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనీ సూచించారు.

### ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.2 వేల కోట్లు :

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయండి. ఇందుకోసం ఈ ఏడాది వెయ్యి కోట్లు, వచ్చే ఏడాది మరో వెయ్యి కోట్లు ఇస్తాం. అటు పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్... ఇటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి.. ఇలా రెండు వైపులా పంపులతో విశాఖ నగరానికి ఈ ప్రాజెక్టులు విస్తరించాలి. వంశధార, నాగావళి, చంపావతి అనుసంధానం చేస్తూ ఈ ప్రాంతంలోని అన్ని రిజర్వాయర్లు నింపడం ద్వారా ఉత్తరాంధ్రలో వాటర్ నెట్వర్క్ ఏర్పాటు చేయాలి. ఇది ఉత్తరాంధ్ర నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. ఏలేరు పూర్తిగా నింపాలి. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని తరలించడానికి ఏలేరు ఎంతో కీలకం.' అని అన్నారు.

### *ముందుగా వరికపూడిసెల ఫేజ్ 1 పనులు*

హెడ్ వర్క్స్ మినహా వరికపూడిసెల ఫేజ్ 1లో మిగిలిన అన్ని పనులు పూర్తి చేసి 24,900 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చేందుకు సిద్ధం చేయాలని సీఎం అధికారులకు చెప్పారు. అలాగే ఫేజ్ 2 పనులకు సంబంధించి అటవీ, పర్యావరణ అనుమతులు వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సాధించాలని ఆదేశించారు. రెండు దశలు పూర్తి చేయడానికి రూ.1,925 కోట్లు వ్యయం కానుండగా, 84,281 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. గతేడాదికన్నా ఈ ఏడాది రాష్ట్రంలో 1.25 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయి. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి సగటు భూగర్భజలాలు 8.43 మీటర్లుగా ఉన్నాయి. భూగర్భజలాలు 8 మీటర్ల కంటే దిగవకు ఉన్న 7,762 గ్రామాల్లో వాటి పెంపునకు ఫామ్ పాండ్స్, చెక్ డ్యామ్‌ల నిర్మాణం వంటి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అలాగే భూగర్భ జలాల సమాచారం రియల్ టైమ్‌లో స్పష్టంగా తెలుసుకునేందుకు వచ్చే 3 నెలల్లో కొత్త సెన్సర్ల ఏర్పాటు పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# మీడియాకు సంకెళ్లు!

- పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- కళంకు కేసులు పెట్టినా... ఇంకా నిలబడి ఉంటుంది!
- నిజం రాయడమే నేరమా?
- నిజం మాట్లాడినందుకే జర్నలిస్టుపై పోలీస్ హింస?
- నిజం చెప్పిన వారిపై దాడి... పాపం ఎవరిది?
- కేసులు మోపితే గళం మూతపడదని తెలుసుకోండి!
- అవినీతిపై రాసినందుకే చర్యలు? ఇది చట్టం కాదు, అణచివేత!

జర్నలిస్టులపై పోలీసులు చూపిస్తున్న "జులుం" నేటి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలాగా నిలిచాయి. సామాన్య ప్రజల ఫిర్యాదులు పట్టించుకోని పోలీసులు, జర్నలిస్టులు తమపై జరుగుతున్న వేధింపులపై ఇచ్చిన వినతులను చెత్తబుట్టలో పడేసే ఇదే పోలీసులు, ఒక ఉన్నతాధికారిపై అవినీతి వార్త వెలువడగానే అత్యుత్సాహంతో సాక్షాత్తు ఒక జర్నలిస్ట్ సంఘ నాయకుడు, పత్రికా సంపాదకుడు అయిన డాక్టర్ బండి సురేంద్రబాబు పై తప్పుడు కేసులు బనాయించడం చూస్తే ప్రజాస్వామాన్ని కూని చేసినట్లు అర్థం అవుతుంది.

ఇంత తక్షణ ప్రతిస్పందన ఎప్పుడైనా సాధారణ ప్రజల కోసం చూపించారా? సామాన్యుల ఇల్లు దోచేస్తే, భూములు కాజేస్తే, బలహీనులపై బలవంతులు దాడి చేసినా "ఇది సివిల్ మేటర్" అంటూ కళ్ళు మూసేసే పోలీసులు, అధికారుల అవినీతి వార్తపై మాత్రం ఉరుకుల పరుగులు పెట్టడం ఏంటి ఈ ద్వంద్వ వైఖరి?

రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రేంజ్ అధికారి మీద అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయంటూ "వార్తా ప్రపంచం"జాతీయ తెలుగు దిన పత్రికలో వచ్చిన వార్తా కథనాన్ని తమ అధికారిపైనే ఆ కథనం అని అన్వయించుకొని నిర్ధారించుకొని హుటాహుటిన "వార్తా ప్రపంచం" జాతీయ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్, నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు మీద గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడాన్ని తీవ్రంగా "ఎల్లో సింగం" దినపత్రిక తరపున ఖండిస్తున్నాము.

ఒక అధికారిపై వార్తాపత్రికలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించి ఆగ్రహం వ్యక్తం చేసి తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టి మీడియా గొంతు నొక్కుతున్న పోలీస్ అధికారుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఇది మీడియాను అనగదొక్కే ప్రయత్నం. ప్రజలకు నిజం చెప్పడమే జర్నలిజం పని. ఆ నిజం చెబితే "మనోభావాలు దెబ్బతిన్నాయి" అంటూ సాక్షాత్తు జర్నలిస్ట్ సంఘం నాయకుడు, ఎడిటర్ పై కేసులు పెడితే ఇకపై ఎవరు నిజం రాస్తారు? ఎవరు అవినీతిని బట్టబయలు చేస్తారు?

జర్నలిస్టులను కేసులతో బెదిరించడం, మీడియా గొంతు నొక్కడం అనేది ఒక పాలనా దౌర్జన్యం. ప్రజాస్వామ్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేసే చర్య. ఈ దేశంలో నేరస్తులు రక్షణ పొందే అవకాశం ఉంది, కానీ నిజం చెప్పే జర్నలిస్టులకు మాత్రం రక్షణ లేకుండా పోయింది?

జర్నలిస్టులు ప్రజల తరఫున మాట్లాడితే, అవినీతి బట్టబయలు చేస్తే, వెంటనే "మనోభావాలు దెబ్బతిన్నాయి" అంటూ కేసులు పెట్టడం న్యాయమా? ఈ దేశంలో మనోభావాలు కాపాడుకోవాల్సింది ప్రజలా లేక అవినీతి పాల్పడిన అధికారులా? అసలు ప్రశ్న – పోలీసులు ప్రజలకు సేవ చేస్తారా లేక అధికారుల అవినీతి కాపాడతారా? ఈ తరహా కేసులు పెట్టడం అనేది జర్నలిస్టులపై నేరుగా భయపెట్టే ఆయుధంగా వాడుతున్నారు. ఇది చట్టం కాదు, ఇది అణచివేత.

**- వీరమాచినేని సూర్య చౌదరి**
**ఎల్లో సింగం(చీఫ్ ఎడిటర్)**

# ప్రతి తెలుగువాడికి లోకేష్ అండ!

- నేపాల్ సంక్షోభంలో.. లోకేష్ లీడర్షిప్ ఓ వెలుగు!
- యువనేత స్పందనతో ప్రాణాలు సురక్షితం!
- కష్టం కలిగిన చోటే.. లోకేష్ సహాయం మొదలైంది!
- నేపాల్‌లో చిక్కుకున్న వారందరిని స్వస్థలాలకు చేర్చిన చర్యలు
- తక్షణ స్పందనతో ప్రత్యేక విమానాలు, వాహనాలు ఏర్పాటు
- ఖాట్మాండూ నుంచి 144 మంది.. బీహార్ గుండా 22 మంది.. సిమికోట్ నుంచి 12 మంది రాక
- రెండు రోజులుగా ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి నిరంతర పర్యవేక్షణ
- ఏపి భవన్, విదేశాంగ శాఖ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం
- లోకేష్ క్రైసిస్ మేనేజ్‌మెంట్‌కు జాతీయ స్థాయిలో ప్రశంసలు



**అమరావతి, సెప్టెంబర్ 11(ఎల్లో సింగం) :** నేపాల్ దేశంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు విద్య,ఐటీ,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ చూపిన ప్రత్యేక చొరవ ఫలించింది. గత రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, నేపాల్ రాయబార కార్యాలయం, రాష్ట్రానికి చెందిన మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఖాట్మాండూ, హేటౌడా, పోఖరా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తెలుగువారు తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. మంత్రి లోకేష్ కృషి కారణంగా నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు సురక్షితంగా బయటపడ్డారు.

రాష్ట్రానికి బయలుదేరిన 144 మంది ఏపీ వాసులు

ఇప్పటికే ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానంలో 144 మంది బయలుదేరారు. వీరిలో 104 మంది విశాఖ విమానాశ్రయానికి చేరుకోనుండగా.. మరో 40 మంది తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలకాలని మంత్రి లోకేష్ కూటమి ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. మరోవైపు నేపాల్ లోని హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది తెలుగువారు బీహార్ సరిహద్దు ద్వారా భారతదేశంలోకి ప్రవేశించారు. అటు నేపాల్ సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించారు. లక్నో నుంచి ప్రత్యేక విమానంలో వీరు రాష్ట్రానికి చేరుకోనున్నారు. నేపాల్ లో చిక్కుకున్న ప్రతి తెలుగువ్యక్తిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చే బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్‌కు ఈ సందర్భంగా ఏపీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.



నేపాల్‌లో చిక్కుకున్న చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చేంత వరకు ఏపీ భవన్, ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ సెంటర్ కొనసాగనుంది. వారిని తీసుకువచ్చే బాధ్యత కూడా కూటమి ప్రభుత్వం తీసుకోనుంది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

ఆర్టీజీఎస్ వార్ రూమ్ నుంచి మంత్రి లోకేష్ బుధ, గురువారాల్లో నిర్వహించిన సమీక్షలో ఢిల్లీ లోని ఏపీ భవన్ ప్రత్యేకాధికారి అర్జా శ్రీకాంత్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, జనసేన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, బండిరెడ్డి రాము, సీనియర్ ఐఏఎస్ అధికారులు ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, కాటంనేని భాస్కర్, కృతిక శుక్లా, అజయ్ జైన్, నారాయణ భరత్ గుప్తా, ప్రఖర్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

నేపాల్‌లో నెలకొన్న సంక్షోభ సమయంలో తెలుగు వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ క్రొత్త ప్రమాణాలు ఏర్పరిచారు. ఏ ఒక్క అప్రమత్తతా లేకుండా, ఎటువంటి అగాహనలేని సమయంలో ఏర్పడిన ఈ పరిస్థితిని లోకేష్ సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. సమస్య వచ్చిందని తెలిసిన క్షణం నుంచే, సమాధానానికి దారి చూపే చర్యలు ప్రారంభించారు.

క్రైసిస్ మేనేజ్మెంట్ అనేది ఒక నాయకుడి ప్రతిభకు అద్దం పడే సందర్భం. గందరగోళంలో గమ్యం కనిపెట్టే సత్తా అవసరం. మంత్రి లోకేష్, ఆ లోచనా స్పష్టత, వేగవంతమైన నిర్ణయం, సమన్వయ సామర్థ్యంతో – దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు. 24 గంటల వ్యవధిలోనే ఖాట్మాండూ, సిమికోట్, బీహార్ సరిహద్దుల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా ఏపీకి రప్పించడం ఆయన చొరవకు ప్రత్యక్ష ఉదాహరణ.












# సంకల్పం నాది... కార్యాచరణ మీది!

## -12 జిల్లాలకు కొత్త కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

- విజయాలకు వీధిదీపం కలెక్టర్లు!
- నా టీమ్ మీరే.. ఆల్ ది బెస్ట్!
- మార్పు మీ చేతుల్లోనే.. సీఎం స్పష్టం
- కలెక్టర్లు కాదు, కమాండర్లు కావాలి!
- పారదర్శక పాలనకు కలెక్టర్లే కీలగడియం
- కష్టం ఉన్న చోటే కలెక్టర్ కనిపించాలి: సీఎం
- అధికారంలో అహంకారం కాదు, ఆచరణ ఉండాలి
- ప్రజలకు అండగా ఉండే నాయకత్వం చూపండి
- ఫలితాలే మీ పర్ఫార్మెన్స్‌కి కొలమానం
- స్పందన త్వరగా, సేవ నిష్కల్మషంగా ఇవ్వండి
- పరిశీలన + ప్రగతి = పాజిటివ్ పాలన



అమరావతి: ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం మాట్లాడారు. సమర్థవంతమైన పాలన అందించే విషయంలో వారికి దిశా నిర్దేశం చేశారు. 360 డిగ్రీల్లో పనితీరు పరిశీలించి మీకు కలెక్టర్లుగా అవకాశం ఇచ్చాను...నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి...బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి అని సిఎం సూచించారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని నేను చెపుతున్నా... మీరు అదే పాటించండి... ప్రజలకు అందుబాటులో ఉండండి.... నిత్యం వారితో మమేకం అవ్వండి... అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి. అప్పుడే మీకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని సిఎం అన్నారు.

### ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి

కలెక్టర్లుగా పోస్టింగులు ఇస్తున్న సందర్భంగా సిఎం మాట్లాడుతూ" నేను 1995లో మొదటి సారి సిఎం అయ్యాను. 30 ఏళ్లలో 15 ఏళ్లు సిఎంగా ఉన్నాను. ఎంతో మంది అధికారులను నియమించాను. చాలా మందితో పనిచేయించుకున్నాను. అయితే ఈ సారి కలెక్టర్లకు పోస్టింగ్‌ల విషయంలో మరింత గట్టి కసరత్తు నిర్వహించాను. గతంలో ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. దీనికి కారణం ఉంది. అనేక సమస్యల మధ్య ఏడాది క్రితం మనం పాలన ప్రారంభించాం. ప్రజలు మాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని తీర్చాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వీటిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కలెక్టర్లే కీలకం. మీ పనితీరే ప్రభుత్వానికి విజయాలను తెచ్చి పెడుతుంది. 1995లో తొలి సారి సిఎంగా ఉన్నప్పుడు చాలా దృఢంగా, కఠినంగా ఉండేవాడిని. ఫైల్స్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలతో అధికారులను పరుగులు పెట్టించే వాడిని. పని విషయంలో ఎక్కడా రాజీ ఉండేది కాదు. ఆ పనితీరు అధికారులకు, ఉద్యోగులకు కొంత కష్టంగా అనిపించినా ప్రగతిలో మార్పు కనిపించింది. అభివృద్ధి వేగవంతం అయ్యింది. అదొక్కటే కాదు... ఎప్పుడు విపత్తు ఉన్నా అధికారులకంటే ముందు నేను వెళ్లే వాడిని... తుఫాన్లు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ముందు నేనే వెళ్లే వాడిని. విశాఖలో హుద్ హుద్ సమయంలో ఫ్లైట్ కూడా వెళ్లని పరిస్థితుల్లో ముందుగా వెళ్లి 10 రోజులు అక్కడే ఉన్నాను. ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు ఆందోళన పోతుంది. ప్రభుత్వం సాయం చేస్తుంది అనే నమ్మకం కలుగుతుంది. స్పందించే ప్రభుత్వంగా అంతా గుర్తిస్తారు. అధికారంలో రిస్క్ ఉంటుంది. లీడర్స్ అనే వాళ్లు రిస్క్ తీసుకోవాలి అప్పుడే ఫలితాలు వస్తాయి. ఫ్యాక్షన్, నక్సలిజం, మత ఘర్షణల విషయంలో సమర్థులైన అధికారులకు స్వేచ్ఛనిచ్చి పనిచేయించాను. దీంతో ఫలితాలు వచ్చాయి. అధికారుల సహకారం, సమన్వయం, మంచి టీంతోనే నేను ఫలితాలు సాధించాను" అని చంద్రబాబు నాయుడు అన్నారు

### మీరే నాం టీమ్

"కలెక్టర్ గా పనిచేయడం అంటే మీకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి మంచి అవకాశం కలెక్టర్ ఉద్యోగం. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేస్తే ప్రతిదానిలో మార్పు చూపించవచ్చు. సాంఘీక సంక్షేమ హాస్టల్ కు వెళ్లి వసతులు చూడండి. ప్రభుత్వ ఆస్తులు రక్షించడంలో మీరే కీలకం. నాడు హైదరాబాద్ లో ఒక అధికారి ఉండే వారు... ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చాను. దీంతో ల్యాండ్ మాఫియాకు చెక్ పెట్టారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపారు. ఒక తాహసీల్దారు బదిలీ అయితే కొత్తగా వచ్చే వాళ్లు.... ల్యాండ్ రికార్డులు అప్పగించడమే కాదు....క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రభుత్వ ఆస్తులు చూపించి వాటి రక్షణ అంశాలు వివరించి బాధ్యతలు అప్పగించే వారు. ఆ స్థాయిలో పనిచేశాం కాబట్టే నాడు ఫలితాలు చూపించాం. కలెక్టర్లుగా మీరు బాధ్యతగా, పారదర్శకంగా ఉంటే... మీ కింది అధికారులు కూడా వాటిని పాటిస్తారు. మీరు వారిలో స్ఫూర్తి నింపాలి. జిల్లా కలెక్టర్ల ఎంపికలో నాకున్న అవకాశాల్లో మీరే బెస్ట్ ఆప్షన్స్ అని సెలక్ట్ చేశాను, మీరు బెస్ట్ ఫెర్మామెన్స్ చూపాలి. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న నా టీం మీరే. పనిచేస్తే ప్రోత్సహిస్తా.....ఆశించిన ఫలితాలు రాకపోతే మాత్రం క్యారీ చెయ్యను. ఇదే సమయంలో నేను పొలిటికల్ గవర్నెన్స్ అని చెపుతున్నా. ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన దాంట్లో మంచి చెడు చూడండి...ప్రజలకు ఉపయోగపడేది అయితే మానవీయ కోణంలో పనిచేయండి. నేను తప్పు చేయమని చెప్పను. పొలిటికల్ గవర్నెన్స్ అంటే తప్పు చేయమని కాదు. కలిసి పనిచేయమని. ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం వారికి ఇవ్వండి. పొలిటికల్ గవర్నెన్స్ చేసిన సమయంలో నేను ఓడిపోలేదు... ఎక్కువ బ్యూరో క్రటిక్ గవర్నెన్స్ చేసినప్పుడే రాజకీయంగా నష్టపోయాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

### ఇతర జిల్లాలతో పోటీ పడండి

"మీ నిర్ణయాలు క్రియేటివ్ గా, ఇన్నోవేటివ్ గా ఉండాలి... కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి... ప్రతి దానికీ డబ్బులు లేవు అని కూర్చుంటే పని అవ్వదు. నేను అన్ని రాష్ట్రాల కంటే ఏపీ నెంబర్ 1 గా ఉండాలి అని అందరితో పోటీ పడుతుంటా.... మీరు కూడా అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలని ఇతర జిల్లాలతో పోటీ పడాలి. ముందుండాలి అనే కసి, పట్టుదల మీకు కనిపించాలి. అసత్యాలు ప్రచారం చేసే మీడియా, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఫస్ట్ అవర్ లోనే మీరు రెస్పాండ్ అవ్వాలి. మనం చేసేది ప్రజల్లోకి వెళ్లాలి.... లేకపోతే అసత్యాల్లో నిజం అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది. కలెక్టర్ అనేది అధికారం కాదు. అహంకారం, ఈగోలు వద్దు.... కామన్ మ్యాన్ గా ఉండాలి" అని సిఎం అన్నారు.

## ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

### - నేడు ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

**అమరావతి, సెప్టెంబర్ 11(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. గన్నవరం విమానాశ్రయం నుంచి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ వెళ్లారు. నేడు ఢిల్లీలో ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నేటి షెడ్యూల్(12.09.2025)

ఉదయం 09.30 గంటలకు రాష్ట్రపతి భవన్ లో ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు.

11.55 గంటలకు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

02.45 గంటలకు సీకే కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుంటారు.

03.00 గంటలకు way to news కాంక్లేవ్ లో పాల్గొంటారు.

సాయంత్రం 04.15 గంటలకు నివాసానికి చేరుకుంటారు.

# రాష్ట్రాభివృద్ధికి కొత్త అధ్యాయం!

## "సూపర్ సిక్స్-సూపర్ హిట్" విజయం: పల్లా శ్రీనివాసరావు

- అనంతపురం సభ.. కూటమి కమిట్‌మెంట్‌కు ముద్ర!
- సూపర్ సిక్స్ సభ... సూపర్ హిట్ విజన్!
- చంద్రబాబు విజన్‌తో ఏరోస్పేస్ హబ్‌గా అనంతపురం
- ఫేక్ ప్రచారాలకే జగన్ ఓటమి.. ఫలితాల పాలనకే కూటమికి విజయాలు
- 90% హామీల అమలే.. ప్రజల్లో నమ్మకానికి నిదర్శనం
- డబుల్ ఇంజిన్ గవర్నెన్స్‌తో రాయలసీమ రీఎలాంచ్
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**అనంతపురం, సెప్టెంబర్ 11(ఎల్లో సింగం):** అనంతపురంలో జరిగిన "సూపర్ సిక్స్.. సూపర్ హిట్" సభ అనంతపురం, రాయలసీమ భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కొత్త దిశా నిర్దేశం చేస్తోందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. రాజమండ్రిలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో 90%ను అమలు చేసి, ప్రజల ముందుకు రావడం గర్వకారణం. అందుకే ఈ సభ కేవలం సూపర్ సిక్స్ కాదు, నిజంగా సూపర్ హిట్ సభ" అని ఆయన అన్నారు.

జగన్ తన పాలనలో ప్రజల్లోకి రాలేదు. ఇంట్లో కూర్చొని సోషల్ మీడియా వేదికగా ఫేక్ ప్రచారాలు చేయడం తప్ప ఆయనకు మరే అజెండా లేదు. మూడు రాజధానులంటూ అబద్ధపు హామీలు ఇచ్చి ఒక్క రాజధాని కూడా ఏర్పాటు చేయలేదు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం అవుతోందని గగ్గోలు పెడుతూనే కేంద్రం నుండి ఒక్క రూపాయి తెచ్చుకోలేకపోయారు. కానీ కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో రూ.14 వేల కోట్లు తెచ్చి, విశాఖ స్టీల్ ప్లాంట్ ను 80% సామర్థ్యంతో నడుస్తున్న స్థితికి తీసుకువచ్చింది. అమరావతి, రాయలసీమ, ఉత్తరాంధ్రపై జగన్ ఫేక్ ప్రచారాలు మాత్రమే చేస్తున్నారు అని విమర్శించారు.

ఎన్టీఆర్ వేసిన బీజాలు, చంద్రబాబు హయాంలో ఫలితాలు ఇచ్చాయి. డ్రిప్ ఇరిగేషన్ తో అనంతపురం హార్టికల్చర్ హబ్ అయింది. చంద్రబాబు విజన్‌తో కియా మోటార్స్ రాకతో అనంతపురం ఆటోమొబైల్ హబ్ గా మారింది. ఇప్పుడు అదే విజన్ తో దేశం గర్వించే ఏరోస్పేస్ హబ్‌గా అనంతపురాన్ని తీర్చిదిద్దుతాం" అన్నారు.

హంద్రీనీవా ప్రాజెక్ట్ అనేది చంద్రబాబు బ్రెయిన్ చైల్డ్. దీని ద్వారా 3,850 క్యూసెక్కుల నీటిని అనంతపురం జిల్లాకు తేవగలిగాం. జీడిపల్లి, భైరవానితిప్ప వంటి అనేక ప్రాజెక్టుల ద్వారా వేల ఎకరాలు సాగులోకి వచ్చాయి. ఇవన్నీ రాయలసీమ భవిష్యత్తు కోసం పునాదులు" అని పేర్కొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాయలసీమకు కేంద్ర సంస్థలు వస్తున్నాయి. పవన్ కళ్యాణ్ అండ, కేంద్ర సహకారం, చంద్రబాబు అనుభవం ఇవన్నీ రాయలసీమ పునరుద్ధరణకు బలమైన ఆధారాలు" అని పల్లా స్పష్టం

# అన్నదాతను నిండా ముంచి... నేడు నీతులా?

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిపై వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019-24 మధ్య ఐదేళ్ల పాలనలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, ఈ దుస్థితిని ప్రజలు అనుభవించారని వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇవ్వమని అడుగుతున్నారని, కానీ ఆ హోదా తాము ఇచ్చేది కాదని, అది ప్రజలు ఇచ్చేదని స్పష్టం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్లు కోల్పోయిన తర్వాత జగన్ పిచ్చి మరింత ముదిరిందని, అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. వారంలో ఒకరోజు వచ్చి పూర్తిగా అబద్ధాలు చెప్పి, మళ్లీ బెంగళూరు వెళ్లిపోతున్నారని, 16 నెలలుగా ఇదే కొనసాగుతోందని అన్నారు. ఈ అబద్ధాలను నమ్మి ప్రజలు మళ్లీ మోసపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం తరపున వాస్తవాలను తెలియజేస్తున్నామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి నిన్న మీడియా సమావేశంలో వైద్య కళాశాలలు, రైతుల సమస్యలపై మాట్లాడారని అయితే ఈ రెండింటిపైనా ఆయనకు కనీస అవగాహన లేదని మండిపడ్డారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, ఆయన పాలనలో ఎవరైనా బయటికి వచ్చి మాట్లాడే అవకాశం ఇచ్చారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్క రైతు కూడా రోడ్లమీదికి రాలేదని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, ఇది విడ్డూరంగా ఉందని అన్నారు. యూరియా సమస్యపై జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాలని నిర్ణయించిన తర్వాత రైతులు ఆందోళన చెందారని దీనికి తోడు కొన్ని ఫేక్ మీడియా ఛానెళ్లు, పత్రికలు యూరియా దొరకడం లేదని దుష్ప్రచారం చేశాయని అన్నారు. అలాగే కొన్ని జిల్లాల్లో అకాల వర్షాల వల్ల, మరికొన్ని జిల్లాల్లో ముందుగా వర్షాలు రావడంతో యూరియాకు డిమాండ్ పెరిగిందని, దీనివల్లే ఒకటి రెండు వారాలు సమస్య ఏర్పడిందని వివరించారు. ఈ సమస్యను భూతద్దంలో చూపించి రైతులు అల్లాడిపోతున్నారని జగన్ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.జగన్ సాక్షి పత్రికలో ప్రచురించిన తప్పుడు ఫోటోలు, వీడియోలు చూపిస్తూ రాష్ట్ర రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ప్రయత్నాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం ముందు జాగ్రత్తగా 7.19 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసిందని తెలిపారు. ఇప్పటివరకు 6.41 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేశామని ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని చెప్పారు. సెప్టెంబర్ 22 నాటికి మరో 55,115 మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వస్తున్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి బతుకే అవినీతి, నీ పార్టీ అవినీతి అంటూ విమర్శలు గుప్పించారు. యూరియాలో రూ.250 కోట్ల అవినీతి జరిగిందని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, రైతులకు ఇచ్చే దానిపై ఎవరైనా అవినీతి చేస్తారా అని ప్రశ్నించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70% యూరియా మార్క్‌ఫెడ్ ద్వారా, 30% ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఎక్కడా అధిక ధరలు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, అయినప్పటికీ తమ ప్రభుత్వం వాటిని అధిగమించడానికి కృషి చేస్తోందని వివరించారు. మిర్చి, కొబ్బరి, నల్లబార్లీ, టమోటా, ఉల్లి వంటి పంటలకు ధరలు తగ్గినప్పుడు తమ ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మామిడి ధర తగ్గితే ఒక్క మామిడి కాయైనా కొన్నావా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఉల్లి ధరలు పడిపోయినప్పుడు కనీసం సమీక్ష కూడా చేయని జగన్, నిత్యం ప్రజల గురించి, రైతుల గురించి పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించడం



దౌర్భాగ్యమని అన్నారు.జగన్ మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి వెళ్లారని, కానీ వాటి నిర్మాణాలు పూర్తి చేయలేదని విమర్శించారు. ఇప్పుడు తాము పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో వాటిని పూర్తి చేయాలని ప్రయత్నిస్తే అధికారంలోకి వస్తే రద్దు చేస్తానని జగన్ బెదిరిస్తున్నారని అన్నారు. పీపీపీ మోడల్‌లో 50% సీట్లు ప్రభుత్వానికి ఉంటాయని, అయినా జగన్‌కు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. అలాగే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడానికి యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్న కృషిని అచ్చెన్నాయుడు అభినందించారు. సూపర్ సిక్స్ సభకు ముఖ్య అతిథిగా వెళ్లాల్సిన లోకేష్, తెలుగువారిని రక్షించడమే తన బాధ్యతగా భావించి ఇక్కడే ఉండి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఇదే నిజమైన నాయకత్వమని, కేవలం అధికారం ఉంటేనే పనిచేస్తాననే ఆలోచన సరైంది కాదని జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్‌లో వరదల సమయంలో నాటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మానవతా దృక్పథంతో వ్యవహరించిన తీరును ప్రశంసించారు. ఉత్తరాఖండ్‌లో వరదల సమయంలో నాటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మానవతా దృక్పథంతో వ్యవహరించిన తీరును ప్రశంసించారు.ఆ సమయంలో చంద్రబాబు గారు తమ చేతిలో ఒక్క పైసా కూడా లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఉత్తరాఖండ్‌లో చిక్కుకుపోయిన తెలుగువారిని రక్షించాలని దృఢ సంకల్పం తీసుకున్నారని తెలిపారు. పది మందితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి వారిని ఉత్తరాఖండ్‌కు పంపి, అక్కడ చిక్కుకున్న తెలుగువారిని సొంత డబ్బులతో విమానాల్లో సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇది నాయకత్వానికి అసలైన నిదర్శనం అని కేవలం అధికారం ఉన్నప్పుడే కాకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే నిజమైన నాయకుడి లక్షణమని అన్నారు. గత ఎన్నికల్లో 11 ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచి ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించకుండా, ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసెంబ్లీకి రానని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 18 నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని, జగన్ వచ్చే ప్రతి మాటకు తాను సమాధానం ఇస్తానని సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

## తెలుగువారికి ఆపదంటే నారా లోకేష్ ముందుంటారు - ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

తెలుగు ప్రజలు ఎక్కడ ఆపదలో చిక్కుకున్నా రక్షించేందుకు మంత్రి నారా లోకేష్ ముందుంటారని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారు అన్నారు. నేపాల్‌లో చోటు చేసుకున్న విపత్కర పరిస్థితుల నుంచి తెలుగు ప్రజలను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్‌కు ఆమె గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నేపాల్ లో జరుగుతున్న మారణహోమంలో తెలుగువారు చిక్కుకున్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారన్నారు.



అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకుని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం మొదలు.. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారని చెప్పారు. మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని వివరించారు. సుమారు 215 తెలుగు ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారని చెప్పారు. మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని వివరించారు. సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.జూన్ 2025లో కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ గారు కృషి చేశారని, గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడుగారు కీలకపాత్ర పోషించి తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యతలను తెలియజేశారని కొనియాడారు.

## టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సిఐటియు తరపున అభినందనలు

**- బ్రహ్మోత్సవాలలో ఎఫ్ఎంఎస్ కార్మికుల కు, హెల్త్ కార్మికుల కు, కాంట్రాక్ట్ కార్మికులకు శ్రీవారి దర్శనం కల్పించండి.**

**- సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం విజ్ఞప్తి**



తిరుపతి సెప్టెంబర్ 11(ఎల్లో సింగం)

రెండవసారి టిటిడి ఈవో గా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్ టిటిడి కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తరపున ప్రత్యేకధన్యవాదాలు తెలియజేస్తున్నాము. టిటిడిలో పని చేస్తున్న ఎఫ్ఎంఎస్, హెల్త్ కాంట్రాక్ట్ కార్మికులుసమస్యలు పరిష్కరించాలనివిజ్ఞప్తి చేస్తున్నాము.

సమస్యలు

1. బ్రహ్మోత్సవాలలో ఎఫ్.ఎం.ఎస్ కార్మికులకు, హెల్త్ కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు దర్శన సౌకర్యం కల్పించాలి.
2. లడ్డు,వడ మంజూరు చేయాలి.
3. డ్యూటీలో ఉన్న మహిళా కార్మికులు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గది వసతి ఏర్పాటు చేయాలి.
4. ఎంప్లాయిస్ క్యాంటీన్ లాగా కాంటాక్ట్ వర్కర్స్ కి తిరుమల లో అన్నప్రసాద క్యాంటీన్ ఏర్పాటు చేయాలి.
5. లడ్డు కార్డు, దర్శన సౌకర్యం కల్పించాలి.
6. ఎఫ్ఎంఎస్ విభాగంలో టిటిడి ఆలస్యం కాకుండా కంపెనీలకు బిల్లులు మంజూరు చేసి, ప్రతినెల 10వ తేదీలోపు కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి.
7. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనం 26వేలకు పెంచాలి.

టీ సుబ్రమణ్యం సిఐటియు

ఢిల్లీ ఎల్లో సింగం న్యూస్.

భారత ఉపరాష్ట్రపతిగా నూతనంగా ఎన్నికైన శ్రీ సి.పి. రాధాకృష్ణన్ రేపు (12వ తేదీన) ప్రమాణస్వీకారం చేయు కార్యక్రమంలో పాల్గొనుటకు ఢిల్లీ వెళ్లిన గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు . ఈ సందర్భంగా ఇటీవల కుమారుడికి జన్మనిచ్చిన కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇంటికి వెళ్లి వారి కుమారుడిని ఆశీర్వదించారు.



# నేపాల్ నుంచి సురక్షితంగా స్వస్థలాలకు తెలుగు ప్రజలు

**- ప్రభుత్వ బాధ్యతను చాటి చెప్పిన మంత్రి నారా లోకేష్..**

**- తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

చంద్రగిరి సెప్టెంబర్ 11 (ఎల్లో సింగం)
నేపాల్ లో జరుగుతున్న మారణ హోమంలో తెలుగు ప్రజలు ఉన్నారని తెలియగానే క్షణం కూడా ఆలస్యం చేయకుండా యువనాయకులు మంత్రి నారా లోకేష్ స్పందించారని తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా తెలుగుదేశం పార్టీ ముందు ఉంటుందన్న విషయం నేపాల్ ఘటనతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. నేపాల్ లో అల్లర్లు జరుగుతున్నాయన్న విషయం తెలియగానే మంత్రి లోకేష్ తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. దీని ద్వారా బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పడమే గాక ఎక్కడెక్కడ ఉన్నారో లోకేషన్ కోఆర్డినేటర్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయించి, నేపాల్ లో చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు,వసతి సదుపాయాలు కల్పించేలా చూశారన్నారు. మానవీయ స్పందన తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మానవీయ స్పందన తమ ప్రజల పట్ల లోకేష్ చాటి చెప్పారని తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకొని పక్కా వ్యూహంతో ఆపదలో ఉన్న ఒక్కొక్కరిని సురక్షితంగా రక్షించి 215 మందిని వారి స్వస్థలాలకు తరలించడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గత జూన్ నెలలోనూ కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆదిబాబు వంటి తెలుగు యువకులను లోకేష్ బాబు రక్షించడాన్ని గుర్తు చేశారు.



## ఆప్తులకు ఆపన్నహస్తానందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

### బాధితులకు సీ.యం.రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

చిత్తూరు సెప్టెంబర్ 11(ఎల్లో సింగం)
ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తానందించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందించి, బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు. చిత్తూరు నియోజకవర్గం మిట్టూరుకు చెందిన కుసుమ, రామభద్రాపురం పంచాయతీకి చెందిన శరత్ లు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై చితికి పోయారు. వైద్యం చేయించుకునేందుకు కూడా స్థోమత లేక ఇబ్బంది పడుతున్న బాధితులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును ఆశ్రయించారు. తాము పడుతున్న కష్టాలను ఎంపీకి మొరపెట్టుకున్నారు ఇందుకు సానుకూలంగా స్పందించిన దగ్గుమళ్ళ ప్రసాదరావు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు.బాధితులు కుసుమకు లక్ష రూపాయలు, శరత్ కు 40 వేల రూపాయలు చెక్కును బుధవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ప్రజలకు వరమన్నారు. కష్టాలలో ఉన్న వారికి ఊపిరినిస్తుందన్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.



## నేపాల్ నుంచి స్వదేశానికి ఆంధ్రులు

### - స్వాగతం పలికిన కూటమి నాయకులు



రేణిగుంట/చంద్రగిరి, (ఎల్లో సింగం):
ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో నేపాల్ లో చిక్కుకున్న తెలుగువాసులు సురక్షితంగా స్వస్థలాలకు చేరుకున్నారు. నేపాల్ లో ఏర్పడిన రాజకీయ సంక్షోభంతో ఆ దేశంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నేపాల్ లో చెప్పుకున్న తెలుగు వారు భయాందోళనకు గురిఅయ్యారు. అయితే నేపాల్ లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా స్వరాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో నేపాల్ లో చిక్కుకున్న ఏపీ వాసులు ప్రత్యేక విమానంలో విశాఖకు చేరుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది నేపాల్ రాజధాని కాట్మండు విమానాశ్రయం నుంచి విశాఖపట్నం చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 104 మంది కాగా ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మంది ఉన్నారు. వారిని ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి తిరుపతికి తీసుకొచ్చారు. తిరుపతి చేరుకున్న తెలుగు వారికి కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళి మోహన్, ఆరని శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడు, ప్రజా ప్రతినిధులు తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాక ప్రసాదాలను అందజేసి స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ప్రత్యేక వాహనాలలో వారు తమ స్వస్థలాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాసరావు, సిఐ మంజునాథ్ ఆర్ ఐ జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ దేవరాయ నిత్యాన్నదాన ట్రస్టు ప్రారంభోత్సవానికి హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

కాణిపాకం (చిత్తూరు) సెప్టెంబర్ 11 (ఎల్లో సింగం)
కాణిపాకంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ దేవరాయ నిత్యాన్నదాన ట్రస్టు, ఆఫీసు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే శ్రీ ఏ.ఎస్ మనోహర్ ట్రస్టు సభ్యులు..ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికిన శ్రీ కృష్ణ దేవరాయ నిత్యాన్నదాన ట్రస్టు సభ్యులు.దానాలో కెల్లా అన్నదానం మిన్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో శ్రీ కృష్ణ దేవరాయ నిత్యాన్నదాన ట్రస్టును ఏర్పాటు చేసి ఆకలిని తీర్చే శ్రీ కృష్ణ దేవరాయ నిత్యాన్నదాన ట్రస్టు సభ్యులకు అభినందనలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.ఇలాంటి అన్నదాన ట్రస్టులు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు..



## సేంద్రియ ఎరువులను వాడాలి : పిఒ



సీతంపేట సెప్టెంబర్ 11(ఎల్లో సింగం)
వ్యవసాయానికి యూరియా కన్నాసేంద్రియ ఎరువులు వాడడం ఉత్తమమని ఐటిడిఎపిఒ పవార్ స్వప్నిల్జగన్నాథ్ అన్నారు.గురువారం ఆయన సోమగండిలో నిర్వహించినఔట్ రీచ్ ప్రోగ్రాంను పరిశీలించారు. ఈసందర్భంగా హాజరైన రైతులకు యూరియాతోపాటు సేంద్రీయ ఎరువులను వాడాలని పిఒసూచించారు. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయంచేయడం వల్ల నాణ్యతతో పాటు అధిక దిగుబడివస్తుందన్నారు. యూరియానుఅవసరమైనంతమేరకు మాత్రమే వాడాలని సూచించారు.అనంతరం సోమగండిలో ఉన్న అంగన్వాడీకేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగావిద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల ఎత్తు,బరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకుఅవసరమయ్యేపోషకాహారాన్ని అందించాలని సూచించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, ఐటిడిఎఎపిఒ జి.చిన్నబాబు, తహశీల్దార్ శ్రీకన్య, మండలవ్యవసాయ శాఖ అధికారి వాహిని, ఇతరఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

### చంద్రగిరి ఎమ్మెల్యే ప్రజా దర్బార్

**- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే .**

**- సాధ్యమైనంత త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తా**

**- గురువారం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.**



తిరుపతి, సెప్టెంబర్ 11(ఎల్లో సింగం)
ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తునట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథరిసార్ట్స్‌లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకార్యాలయంలో గురు వారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే .ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయలలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా అని తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నేపాల్‌లో జరుగుతున్న ఆందోళనలు, హింసాకాండలో చిక్కుకుపోయిన లితెలుగువారిని సురక్షితంగా స్వస్థలాలకు చేరవేయడంలో నారా లోకేష్ గారి కృషి అపారమైనది...

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియల శిరీష విజయభాస్కర్



**రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):** నేపాల్‌లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన క్షణం ఆలస్యం చేయకుండా, అనంతపురం పర్యటనను రద్దు చేసి, ఉదయాన్నే హుటాహుటిన అమరావతికి చేరుకొని రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్‌ను కమాండ్ కంట్రోల్ రూమ్‌గా మార్చి సహాయక చర్యలను ప్రారంభించారు.

బాధితులతో నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, వారు ఎక్కడ చిక్కుకుపోయారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు. ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి, చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, వసతి సదుపాయాలను అందేలా చూడటం జరిగింది.

మానవీయ విలువలతో కూడిన స్పందన, ప్రజల పట్ల ప్రభుత్వ బాధ్యతను లోకేష్ గారు మరోసారి చాటిచెప్పారు. కేంద్రంతో సమన్వయం చేస్తూ పక్కా వ్యూహంతో ముందుకు కదిలి, సుమారు 215 మంది తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించడంలో లోకేష్ గారు కీలకపాత్ర పోషిస్తున్నారు.

**ఇది ఒక్కసారే కాదు**

ఇటీవల కంబోడియా సైబర్ స్కామ్‌లో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లకు బలైన మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ గారు ముందుండారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని, గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడిన వారిని స్వదేశానికి రప్పించడంలో చంద్రబాబు నాయుడుగారి కృషి అందరికీ తెలిసిందే. జగన్ రెడ్డి మాత్రం నేపాల్ ఘటనపై కనీస స్పందన చూపకపోవడం విచారకరం. మానవతాదృక్పథం లేకుండా వ్యవహరించడం ఆందోళన కలిగించే విషయం. తెలుగువారు ఎక్కడ, ఎప్పుడైనా కష్టాల్లో ఉన్నా వారి పక్కన నిలబడేది తెలుగుదేశం పార్టీ అనే నిజం మరోసారి బయటపడింది. నారా లోకేష్ గారు

## ఏజెన్సీ లో గిరిజన ప్రజలకు మంచి సేవలు అందించిన ఏ అధికారికైనా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుంది..

# రంపచోడవరం ఐటీడీఏ నూతన ప్రాజెక్ట్ అధికారి స్వరణ్ రాజ్

**రంపచోడవరం సెప్టెంబర్ 11 (ఎల్లో సింగం ప్రతినిధి):** గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి నూతన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వారికి గజమాలతో నూతన ప్రాజెక్ట్ అధికారి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన ప్రజలకు ఏ సమస్యలైన పరిష్కరించిన ఏ ప్రాజెక్టు అధికారికైనా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఇప్పటివరకు పనిచేసిన ప్రాజెక్ట్ అధికారీ చేసిన పనులు ఇంతమంది వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది అదేవిధంగా వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు ప్రశంసించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. బదిలీపై వెళుతున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ ఆత్మీయ వీడ్కోల సభకు వచ్చినటువంటి వివిధ శాఖ సంబంధించిన అధికారులు సిబ్బంది అదేవిధంగా వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు వచ్చిన వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఒక టీం వర్క్ ద్వారా వివిధ





అభివృద్ధి పనులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నేను 13 నెలల పది రోజులు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేయడం జరిగిందని ఆయన తెలిపారు. నా హయాంలో వై. రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజించి గుర్తేడు మండలం నా హయాంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయడం జరిగిందని అదేవిధంగా గుర్తేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని ఈ కొత్త మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు ఎప్పటికప్పుడు అందించే విధంగా సులభతరం అవుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో 120 పంచాయితీల పరిధిలో గ్రామాలకు ఎప్పటికప్పుడు గ్రామ సభలు తీర్మానం చేసుకునే విధంగా పీసా చట్టం ద్వారా తీర్మానాలు చేసే విధంగా నూతనముగా ఎన్నుకోబడిన పిసా ఉపాధ్యక్షులకు, పిసా కార్యదర్శులకు ఐటీడీఏ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ముస్కా ద్వారా ఏజెన్సీ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించుచున్నందుకు కేంద్ర ప్రభుత్వం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని పరిశీలించి బృందం ద్వారా రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మారుమూల గ్రామాల గిరిజనులకు విద్య వైద్యం కరెంటు రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని జీడి మామిడి పిక్కల రైతులకు ఈ ప్రాంతంలోనే జీడిమామీడి పిక్కల ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మారేడుమిల్లి వై. రామవరం మండలాలలో రబ్బరు తోటల అభివృద్ధికి రబ్బరు ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు రబ్బర్ బోర్డు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రబ్బర్ రైతులు అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేసే విధంగా సంబంధిత పై అధికారులతో సంప్రదించడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఏజెన్సీ లో గిరిజన ప్రజల సమస్యలు తెలుసుకుని బదిలీపై వెళుతున్న ప్రాజెక్ట్ అధికారి వారు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నో విషయాలు బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ అధికారి వారి ద్వారా తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రజల సమస్యలు ఏ అధికారి అయిన పరిష్కరించిన యెడల ప్రజల్లోనూ, సంబంధిత అధికారులలోనూ మంచి పేరు ఉంటుందని ఆయన అన్నారు. ఈ విడ్కోలు సమావేశంలో రంపచోడవరం ఏపీ ఓ జనరల్ డి ఎన్ వి రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్ ,సబ్ డి ఎఫ్ ఓ అనుష, డిప్యూటీ డైరెక్టర్లు రుక్మాండయ్య, షరీఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, పీహెచ్ఓ దేవదానం, పిఏఓ రాంబాబు, ఎస్ ఓ మార్తమ్మ, తహసిల్దార్లు సిహెచ్ శ్రీనివాసరావు, బాలాజీ, సత్యనారాయణ, దొరడియా, ప్రజాప్రతినిధులు స్వప్న కుమారి, కారం సురేష్, దంగేటి సత్తిబాబు, ఎంపీడీవోలు, సిడిపివోలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ అధికారి వారికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది సాలువాతో పూలమాలలతో, బొకేలతో సన్మానించడం జరిగింది.

# పోలేరమ్మ జాతర మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక

- వెంకటగిరి పోలేరమ్మ జాతరలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు.
- వేమిరెడ్డి దంపతులకు ఆలయ పెద్దల ఘన స్వాగతం.
- పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.
- ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.





శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారి కృపతో ఆంధ్రప్రదేశ్ రాష్టం పరిశ్రమలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్న పోలేరమ్మ జాతరకు హాజరైన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు వేమిరెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. జాతర సందర్భంగా పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే జాతరలు సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక ఐక్యత, భక్తి, ప్రవృత్తికి ప్రతీకలన్నారు. చారిత్రాత్మక వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు 40 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి కార్యవర్గంతో పాటు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, నెల్లూరు డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సభ సక్సెస్ ను వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు

**- అందుకే ఖాళీ కుర్చీలంటూ ప్రచారాలు చేస్తున్నారు**

**- వైసీపీకి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కౌంటర్**

**- సభ సక్సెస్ పై అధ్యక్షుడు పల్లా, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి సంబరాలు**

అనంతపురం ఎల్లో సింగం

అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభకు సక్సెస్ కావటాన్ని వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, విశాఖ ఉత్తరం శాసనసభ్యులు విష్ణుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువగా జనం వచ్చారన్నారు. ఈ సభను ఇంత విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లాలో గడిచిన ఎన్నికల్లో 14 స్థానాలకు 14 స్థానాలు గెలిచామని అప్పుడు ఎన్నికల్లో సత్తా చాటి ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చి జిల్లాలో తెలుగుదేశం బలం ఎలా ఉందో చూపించామన్నారు. ఈ సభ విజయవంతం అవడం జీర్ణించుకోలేక.. బలవంతంగా జనాన్ని తరలించామని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయని అంటున్న నాయకులు ఒక్కసారి సభ ప్రాంగణం వద్దకు వచ్చి ఉంటే జనం ఏ విధంగా వచ్చారన్నది కనిపించేదన్నారు. వాస్తవంగా ఈ సభలో జనం పట్టక రోడ్లపై వేల సంఖ్యలో ఉన్నారన్నారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యి జనం రాలేకపోయారన్నారు. మా సభ గురించి మాట్లాడే ముందు మీ పార్టీ ఉణికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలని వైసీపీ నాయకులకు కౌంటర్ ఇచ్చారు. ఈ సభకు జనం తరలి రాకుండా చేసిన కుట్రలు పని చేయలేదన్నారు. ఈ సభ వేదికగా మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాపై ప్రేమను చాటుకున్నారని.. జిల్లా అభివృద్ధికి ఒక బ్లూప్రింట్ రెడీ చేసామని చెప్పారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## నేపాల్ లో చిక్కుకుని విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విజయనగరం వాసులకు విమానాశ్రయంలో స్వాగతం పలికిన ఎమ్మెల్యే అదితి గజపతి రాజు

విజయనగరం ఎల్లో సింగం


నేపాల్ లో చిక్కుకుని ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విజయనగరం వాసులకు విమానాశ్రయంలో స్వాగతం పలికిన ఎమ్మెల్యే అదితి గజపతి రాజు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి రప్పించేందుకు ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్నిరాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ నిరంతరం పర్యవేక్షిస్తూ బాధితులకు ధైర్యం కల్పించారు. ఈ క్రమంలో ఈరోజు సాయంత్రం నేపాల్ నుండి విశాఖపట్నం విమానాశ్రయానికి ప్రత్యేక విమానం చేరుకోగా, అందులో విజయనగరమునకు చెందినవారు 34 మంది ఉన్నారు. ఈ సందర్భంగా విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు విశాఖపట్నం విమానాశ్రయానికి వెళ్లి విజయనగరం వాసులకు స్వాగతం పలికారు.



నేపాల్ నుండి వచ్చిన వారు:

1. అవనాపు శ్యామలరావు
2. ఎల్. మురళీకృష్ణ
3. ఎల్. శారద
4. బి. కామేశ్వరరావు
5. %దీూా% మాలతీ
6. డి. మురళి
7. డి. రేణుక
8. మహాపాత్రో శివప్రసాద్
9. మహాపాత్రో ప్రదీప్
10. ఎద్దు సుబ్బారావు
11. కర్రీ శ్రీనివాసరావు
12. మల్ల రాజు
13. కర్రీ సత్యనారాయణ
14. కె. పద్మ
15. ఎస్.వి. రమణ
16. ఎస్. రమ
17. ఆర్.ఎస్. రావు
18. ఆర్. దేవి
19. డి.ఎస్.రావు
20. బి.రాధ
21. వి. లక్ష్మి
22. పత్తిగిల్లి సూర్యకుమారి
23. ఏ. లలిత
24. ఓ. బంగార్రాజు
25. %ూాచీ% . సూర్యకళ
26. కె. ఈశ్వర్
27. కె.ఎల్. రావు
28. కే.రామయమ్మ
29. %=ూా+% . రెడ్డి
30. కె.ఎస్.రావు
31. కె.సత్యనారాయణ
32. జి.సత్యనారాయణ
33. ఎం. రాజు
34. ఎం. శేఖర్

## సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాలను సత్కరించిన శైవ ఆగమ సామ్రాట్ శివశ్రీ బాలానంద శివాచార్య స్వామి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

అక్కయ్యపాలెం జాతీయ రహదారి పక్కన శ్రీ లక్ష్మీ వినాయక ఆలయం అనుబంధ ఆధ్యాత్మిక సేవా సంస్థ శ్రీ గురుపాద సేవా సమితి వారి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు నేమాల హేమ సుందరరావు సమాజానికి అందిస్తున్న అత్యున్నత సేవలను గుర్తిస్తూ ఆలయ ప్రధాన అర్చకులు శైవ ఆగమ సామ్రాట్ శివశ్రీ బాలానంద శివాచార్య స్వామి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ లు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. జర్నలిస్ట్ గా హేమసుందర్ గత మూడు దశాబ్దాలుగా సమాజానికి అందిస్తున్న సేవలను వారు కొనియాడారు.

## క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులు కోరితేనే ఆదివాసి సంక్షేమ పరిషత్ వారికి అండగా నిలబడింది

**-డబ్బులు ఇచ్చి ప్రజల్ని మార్చగలరేమో చట్టాల్ని మార్చలేరు.!**

**-అన్ని నిజాలు కోర్టులో తేలుతాయి.**

రంపచోడవరం సెప్టెంబర్ 11 (ఎల్లో సింగం ప్రతినిధి):

గురువారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ సభ్యులు రంపచోడవరం మండలం నరసాపురం గ్రామం లో గల క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కొంతమంది నాన్ ట్రైబల్స్ నరసాపురం గ్రామస్తులను రెచ్చగొట్టి నిరంతరం ఆదివాసి సమాజం కోసం పాటుపడుతున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ పై తప్పుడు ఆరోపణ చేయించడం సరికాదని, క్వారీ వలన నష్టపోతున్న బాధితులు తమను ఆశ్రయిస్తేనే తాము క్వారీ వల్ల జరుగుతున్న అక్రమాలపై బాధితులకు జరుగుతున్న నష్టం పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడమైనది ఆయన తెలియజేశారు. క్వారీ వెనక ఉన్న కొంతమంది నాన్ ట్రైబల్స్ ఆదివాసులను రెచ్చగొట్టి తామపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని. క్వారీ కి సంబంధించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏనాడు కూడా ఎవరి దగ్గర రూపాయి ఆశించలేదని, ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేయిస్తే దీని వెనుక ఉన్న కుట్ర దారులకు తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఆదివాసీల అభివృద్ధి కోసమే ఆదివాసి సంక్షేమ పరిషత్ పాటుపడుతుందని, ఆదివాసుల్ని నష్టపరిచే విధంగా ఏ రోజు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ప్రయత్నించలేదని, గ్రామంలోని మొదట కొంతమంది గ్రామస్తులు క్వారీకి సంబంధించిన లెక్కలు అడగగా , బినామీలుగా వ్యవహరిస్తున్న కొంతమంది మీకు చెప్పవలసిన అవసరం లేదని అదే గ్రామంలో ఉన్నటువంటి గ్రామస్తులతో వాగ్వాదము చేయడంతో ఆ గ్రామస్తుల స్వయంగా మా సంఘం ప్రమేయం లేకుండా ఐటిడిఏ రంపచోడవరం లో ఫిర్యాదు చేయడం జరిగిందని. ఆ తర్వాత ఫిర్యాదుదారులను, క్వారీల బినామీదారు లు మరియు దాన్ని వెనకున్న నాన్ ట్రైబాల్స్ డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నం చేశారని అయినా లొంగకపోతే పలు విధాలుగా భయపెట్టే సాగారని, ఈ తరుణంలోనే ఆ గ్రామంలో ఉన్న మరి కొంతమంది బాధితులు బయటకు వచ్చి, ఫిర్యాదుదారులు మరియు క్వారీ వల్ల నష్టపోతున్న రైతులు, క్వారీ బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇల్లు ధ్వంసమైన బాధితులు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘాన్ని ఆశ్రయించారని, ఆ తర్వాత క్వారీ పై జరిపిన పలు దర్యాప్తులలో సంఘం దృష్టికి అనేక అవకతవకలు వచ్చాయని దాని ఆధారంగానే నరసాపురంలోని గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. కొంతమంది చెప్పుదు మాటలువిని గ్రామస్తులుమొత్తం అనుభవించాల్సిన టువంటి క్వారీ నిధులను గ్రామాల్లోని కొంత మంది అనుభవిస్తూ వారి తప్పులని కప్పి పుచ్చుకోవటం కోసం సంఘంపై బురద చల్లడం సరికాదని,



మేము చేసేది తప్పు అయితే అసలు ఆ విషయంలోనే అడుగు పెట్టమని, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసుల పక్షం మే ఎప్పుడు ఆయన అన్నారు. సంఘంపై తప్పుడు వాక్యాలు చేస్తున్న ఆదివాసులకు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామం మొత్తం ఓనర్ గా ఉండాల్సినటువంటి క్వారీ లో వారిని కూలీలుగా మార్చి క్వారీ నిర్వహణ దారులు వారి పబ్బం గడుపుకుంటున్నారు ఈ విషయాన్ని నరసాపురం ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. మేము డబ్బులు డిమాండ్ చేసినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమేనని ఆయన సవాలు విసిరారు. నిజ నిజాలు అన్నీ కూడా త్వరలోనే కోర్టు లో తేలుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్తు జిల్లా అధ్యక్షులు తీగల బాబూరావు, డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్, క్వారీ వాళ్ళ నష్టపోతున్న బాధితులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం

- రాష్ట్రంలో 96 శాతం కుటుంబాల కార్డులకు ఈకేవైసీ పూర్తి చేశాం
- స్మార్ట్ రేషన్ కార్డులు రానివారికి డిసెంబర్ లో రిజిస్టర్ పోస్టు ద్వారా అందజేత
- నాదెండ్ల మనోహర్, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి



విజయవాడ,ఎల్లో సింగం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకైవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు.స్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకెవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు. రేషన్ కార్డులో మార్పులు చేయాల్సి వస్తే.. సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. అక్టోబర్ 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. వచ్చే వారం నుంచి మన మిత్ర యాప్ లో కూడా కార్డులో మార్పులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు రేషన్ షాపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనుకుంటే ఆయా షాపు వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను మీ ఫోన్ లో స్కాన్ రేషన్ షాపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనుకుంటే ఆయా షాపు వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను మీ ఫోన్ లో స్కాన్ చేసి, అక్కడ మీకు కలిగిన ఇబ్బందిని తెలియచేయవచ్చన్నారు. నవంబర్ 1 వ తేదీ నుంచి నామినల్ ఫీజు రూ. 35 చెల్లిస్తే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పోస్టల్ శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులోఇంటికి పంపిస్తున్నామన్నారు. అక్టోబర్ 31 వరకు మాత్రం ఉచితంగా నిర్ధేశించిన ప్రాంతాల్లో ఈ స్మార్ట్ కార్డులు అందిస్తామన్నారు. మూడు నెలలు వరుసగా రేషన్ తీసుకోకుంటే రేషన్ కార్డు రద్దు అవుతుందని కాని ఆ తర్వాత సచివాలయాలకు వెళ్లి సరైన సమాచారం ఇస్తే%౯% మళ్లీ రేషన్ కార్డు యాక్టివేట్ అవుతుందన్నారు. 890 కార్డులు రద్దుకు సంబంధించి మాకు దరఖాస్తులు వచ్చాయని, స్థానిక తహశీల్దారు దీనిపై పరిశీలన చేసిన తర్వాత అర్హత ఉంటే మళ్లీ కార్డులు పునరుద్దరిస్తామన్నారు. రాష్ట్రంలో 4.42 కోట్ల మందికి ప్రతి నెలా రేషన్ ను సరఫరా చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ మూడో విడతలో ఉన్నామన్నారు. 97.59 లక్షల మందికి తొలి విడతలో దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. రైస్ కార్డు ఉన్న అందరినీ అనుసంధానం చేసి.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 5 కేజీల సిలిండర్ నుంచి 14.5 కేజీల సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మొదటి, రెండో విడతకు మనకు కొత్తగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్ లు పెరిగాయన్నారు. స్మార్ట్ కార్డులో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే వారి వివరాలు వస్తాయన్నారు. వైట్ కార్డు ఉన్న అందరికీ ప్రభుత్వం అమలు చేసే పథకాలు స్మార్ట్ రేషన్ కార్డుకు కూడా వర్తిస్తాయన్నారు. సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేసిన విధంగా పనిచేస్తున్నామన్నారు.

# నేపాల్ బాధితులకు స్వాగతం పలికిన

## పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర

- సొంత ఖర్చులతో ఎయిర్‌పోర్ట్ నుంచి పార్వతీపురానికి రవాణా సౌకర్యం ఏర్పాటు
- మంత్రి నారా లోకేష్ నిరంతర కృషిపై ప్రశంసలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

నేపాల్ రాజకీయ సంక్షోభం నేపథ్యంలో చిక్కుకొని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో గురువారం సాయంత్రం క్షేమంగా విశాఖ చేరుకున్న పార్వతీపురం మన్యం జిల్లా బాధితులను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఎయిర్ పోర్ట్ వద్ద స్వాగతం పలికారు. పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాలకు చెందిన బాధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయం నుంచి పార్వతీపురం వెళ్లేందుకు వారికి వాహనాలు, మార్గం మధ్యలో భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కష్ట, సుఖాల్లో తోడు ఉంటుందని వారికి ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తుందని ఈ ఘటనతో మరోసారి రుజువైందని కొనియాడారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షించి నేపాల్ లో చిక్కుకున్న తెలుగు ప్రజలను క్షేమంగా ఇళ్లకు చేర్చారని తెలిపారు. నాయకుడంటే లోకేష్ లా ఉండాలని ప్రశంసలు కురిపించారు...

# జిసిసి హమాలీ వర్కర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి....

## ఏఐటిసి నాయకులు కుమార్

రంపచోడవరం సెప్టెంబర్ 11(ఎల్లో సింగం ప్రతినిధి):

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న జిసిసి లో పనిచేస్తున్న హమాలే వర్కర్స్ ను ఉద్యోగులుగా ప్రకటించాలని ఏఐటీయూసీ నాయకులు చిత్తూర్ కుమార్ డిమాండ్ చేశారు ఈనెల 10వ తేదీన దానికి రంపచోడవరంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కర్స్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కుమార్ హాజరైనారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి నుండి జిసిసి కార్మికులు కూలీలుగా పని చేస్తున్నారని వారికి ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కూడా కార్పొరేషన్ సంస్థ కల్పించలేదని అన్నారు వారికి ప్రమాదం జరిగిన కనీసం పట్టించుకున్న నాధుడే కరువాయాడని వారికిచ్చే కూలి జీతాలు కూడా కనీసం కుటుంబం పోషణకు కూడా సరిపోవడం లేదని ఆయన ధ్వజమెత్తరు తక్షణమే జిసిసి కార్మికులను ఉద్యోగులుగా ప్రకటించి వారికి కనీస వేతనం చెల్లించాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కుమార్ డిమాండ్ చేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి పండు బాబు మాట్లాడుతూ బీసీసీ లో పనిచేస్తున్న కార్మికులకు బోనసులు చెల్లించడంలో కూడా అధికారులు విఫలమవుతున్నారని స్థానికంగా ఉన్న



లోడింగ్ కు ఒక ధరసివిల్ సప్లై కి సంబంధించి ఒకదారా చెల్లిస్తున్నారని ఆయన అన్నారు మా సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ రూపొందించుకొని ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశానికి సిపిఐ రంపచోడవరం నాయకురాలు గోమదుర్గ సుబ్బారావు యూనియన్ నాయకులు అప్పారావు రాజబాబు స్వామి కార్మికులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే జయకృష్ణ జన్మదిన వేడుకలు..

## అభిమానుల శుభాకాంక్షల వెల్లువ



సీతంపేట సెప్టెంబర్ 11(ఎల్లో సింగం)

పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పుట్టిన రోజు వేడుకలను పాలకొండ పట్టణంలో ప్రైవేటు కళ్యాణ్ మండపం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలు మంత్రి గుమ్మడి సంధ్యారాణి కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి అరకు పార్లమెంటు అధ్యక్షులు కిడాంబి శ్రావణ్ కుమార్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్థానిక కోట దుర్గా ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించి అభిమానులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు కలిసి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. పట్టణంలోని బస్టాండ్ మొదలుకొని కళ్యాణ మండపం వరకు సెంటర్లలో ఫ్లెక్సీ లు, కట్ అవుట్ లు కట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. పలు సేవా కార్యక్రమాలతో సంబరాలు జరిపి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువకుడు ప్రాణం కాపాడిన జీఆర్పీ పోలీసులు....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ గేటు సమీపంలో గురువారం రాత్రి ఒక వ్యక్తి ఆత్మహత్య యత్నానికి పాల్పడుతున్నట్లు విధుల్లో ఉన్న జీఆర్పీ పోలీసులు గుర్తించారు. హెచ్ సీ రత్నకుమార్, కానిస్టేబుల్ దిలీప్ అక్కడకు వెళ్లి ఆ వ్యక్తిని కాపాడి వివరాలు సేకరించారు. జియమ్మవలస మండలం చినకుదమ గ్రామానికి చెందిన టొంప శ్రీకాంత్, తండ్రి సంఘమేష్ మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదని మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకోవాలని భావించినట్లు తెలిపారు. హెచ్ సీ రత్నకుమార్ యువకుడికి కౌన్సిలింగ్ చేసి తండ్రికి అప్పగించారు..

# సూపర్ సిక్స్ పథకాలే కాదు..

## సభ కూడా సూపర్ హిట్ అయ్యింది

◆మూడు పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు

◆రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి

◆సుపరిపాలనే ధ్యేయం.. 2029 ఎన్నికలే లక్ష్యంగా పని చేస్తాం

◆వైసీపీ విషప్రచారాన్ని ప్రజలు నమ్మరు.. జగన్ ని అసలే నమ్మరు

అనంతపురం ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల తరహాలోనే అనంతపురం నిర్వహించిన సభ కూడా సూపర్ హిట్ అయ్యిందని.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ విజయవంతమైన నేపథ్యంలో హెూటల్ మాసినేని గ్రాండ్ లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, టిడిపి అధ్యక్షులు, కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలు బికే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, వడ్డే అంజనప్ప, ఎడిసిసి చైర్మన్ ముంటిమడుగు కేశవ్ రెడ్డి, టిడిపి నాయకులు ఆలం నరసానాయుడు, శ్రీధర్ చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము ఊహించిన దానికన్నా సభ ఇంకా గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. తాము 2లక్షల వరకు జనం అంచనా వేశామని.. కానీ 3లక్షలకు పైగా జనం వచ్చారన్నారు. ఇంతలా జనం తరలి రావడం వెనుక టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకుల కృషి ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలయ్యాయి కాబట్టి ప్రజలు కూడా భారీ స్థాయిలో తరలివచ్చారన్నారు. ప్రజల్లో తమ ప్రభుత్వం పై విశ్వాసం పెరిగిందని.. అందుకే జనం వస్తున్నారన్నారు. సాధారణంగా ఒక పార్టీ ఏదైనా హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తే.. ఐదేళ్లలో నెరవేర్చడం చూస్తుంటాం.. కానీ మా కూటమి ప్రభుత్వం మాత్రం తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల ముందుకొచ్చామన్నారు. ప్రజలిస్తున్న సహకారంతో భవిష్యత్తు వైపు ధైర్యంగా అడుగులు



వేస్తున్నామని.. 2029 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు మమ్మల్ని ఇంతలా ఆదరిస్తుంటే.. వైసీపీ నాయకులు మాత్రం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని బెదిరించి ఈ సభకు తాము తీసుకొచ్చామని విష ప్రచారం చేస్తున్నారన్నారు. బెదిరించి వందమందిని తీసుకురావచ్చు కానీ లక్షలాది మంది ప్రజలు ఎలా వస్తారని ప్రశ్నించారు. ఈ సభను దిగ్విజయం చేసిన మూడు పార్టీల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జగన్ అధికారంలో ఉండగా ఒక్కసారైనా ప్రజల్లోకి వచ్చారా.. అని నిలదీశారు. ప్యాలెస్‌లో ఉంటూ ఫేక్ ప్రచారాలు చేశారన్నారు. ఇప్పుడు కూడా అమరావతి, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైతుల విషయాల్లో అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనం మధ్య ఉండే నాయకుడని... ఈ ప్రచారాన్ని ఎవరూ నమ్మరని పల్లా శ్రీనివాసవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జనసేన నాయకులు అంకె ఈశ్వరయ్య కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ శక్తి పది రోజులు ప్రత్యేక ఎవేర్నెస్ సంకల్ప

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ వారు మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ,ప్రాజెక్టు డైరెక్టర్ మరియు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారినీ టీ కనకదుర్గ ఆదేశాలతో మిషన్ శక్తి పథకం అమలు లో భాగంగా ప్రత్యేక 10 రోజుల అవగాహన కార్యక్రమామ అయినటువంటి సంకల్ప ప్రోగ్రామ్ లో భాగంగా చివరి రోజు పోక్సో చట్టం పై అవగాహన మరియు బాల్య వివాహాల మీద అవగాహన కల్పించటకు స్థానిక కాలేజీ లో అవగాహన కల్పించటం జరిగింది. పోక్సో (POCSO) చట్టంపోక్సో చట్టం అంటే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (Protection of Children from Sexual Offences Act 2012). ఈ చట్టం పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడి మరియు పోర్నోగ్రఫీ వంటి నేరాల నుండి రక్షణ కల్పిస్తుంది. లక్ష్యం: పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి, లైంగిక నేరాల నుండి వారిని రక్షించడం.అమలులోకి వచ్చిన తేదీ: నవంబర్ 14, 2012."పిల్లవాడు" అంటే ఎవరు: 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఏ వ్యక్తి అయినా (అబ్బాయి లేదా అమ్మాయి).

**ప్రధాన లక్షణాలు:**

లింగ-తటస్థ చట్టం: నేరానికి గురైన పిల్లవాడు అబ్బాయి లేదా అమ్మాయి కావచ్చు, నేరస్తుడు కూడా అబ్బాయి లేదా అమ్మాయి కావచ్చు.నివేదన తప్పనిసరి: లైంగిక వేధింపుల గురించి తెలిసినవారు, అది జరిగిన తర్వాత లేదా జరుగుతుందని తెలిసినా, పోలీసులకు లేదా చైల్డ్‌లైన్‌కు (1098) నివేదించడం తప్పనిసరి.

చైల్డ్-ఫ్రెండ్లీ వ్యవస్థ: విచారణ సమయంలో పిల్లలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేస్తుంది. బాధితుడు నిందితుడిని నేరుగా కలవాల్సిన అవసరం లేదు.

**బాల్య వివాహాలు**

బాల్య వివాహం అంటే చట్టబద్ధమైన వివాహ వయస్సు రాకముందే పిల్లలకు వివాహం చేయడం. ఇది పిల్లల హక్కుల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది మరియు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

నిషేధం: బాల్య వివాహాల నిరోధక చట్టం, 2006 (Prohibition of Child Marriage Ac, 2006) ప్రకారం బాల్య వివాహం ఒక నేరం.

**చట్ట ప్రకారం వివాహ వయస్సు:**

అబ్బాయిలకు: 21 సంవత్సరాలు.

అమ్మాయిలకు: 18 సంవత్సరాలు.

సమస్యలు:

అనారోగ్య సమస్యలు: యుక్తవయస్సులో లేని బాలికలు గర్భం దాల్చడం వల్ల ప్రసవ సమయంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

చదువుకు దూరం: బాల్య వివాహాల వల్ల చాలా మంది పిల్లలు,ముఖ్యంగా బాలికలు, చదువు మానేయాల్సి వస్తుంది. పేదరికం: ఇది పేదరికాన్ని పెంచుతుంది, ఎందుకంటే పిల్లలు సరైన విద్య, నైపుణ్యాలు మరియు ఉద్యోగఅవకాశాలు కోల్పోతారు.





**నిరోధక చర్యలు:**

బాల్యవివాహాలను ఆపడానికి గ్రామ పంచాయతీ సభ్యులు, పోలీసులు మరియు చట్టం అమలు చేసే అధికారులు కీలక పాత్ర పోషిస్తార ప్రజలలోఅవగాహన కల్పించడం, బాలికలకు విద్యను అందించడం, మరియు చట్టాన్ని కఠినంగా అమలు చేయడం వంటి చర్యలు అవసరం.ఆపదలో ఉన్న పిల్లల కోసం చైల్డ్‌లైన్ (1098) వంటి అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమములో వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ శాంతి కుమారి,కౌన్సిలర్ పల్లవి , కేసు వర్కర్స్ గౌరీ , DCPU సిబ్బంది ప్రిన్సిపాల్ లెక్చరర్స్ మరియ కాలేజీ విద్యార్థులు మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం - చదివిద్దాం

## డిప్యూటీ. హెచ్. ఈ.ఓ. మహమ్మద్ రఫీ

కలికిరి ఎల్లో సింగం

ఆడపిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం (భేటీ బచ్చావో -భేటీ పడావో )అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల లో డి. ఎమ్. హెచ్. ఓ ఆదేశాల మేరకు విద్యార్థులకు ప్రిన్సిపాల్ సోమశేఖర్ అధ్యక్షతన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుచు ప్రస్తుతం పిల్లల (0-6) లింగ నిష్పత్తి మన జిల్లా లో 916 ఉందని అనగా 1000మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారని అన్నారు. లింగ వివక్షత వల్లనే ఇలా జరుగుతుంది అన్నారు. ఇందుకే గర్భస్త పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి టి )అమలులోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని తెలుసు కూవడం చట్ట రీత్య నేరం అని ఈ చట్టాన్ని ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్కానింగ్ అనే ప్రక్రియ గర్భం లో ఉన్న శిసువు యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసు కూవడానికే తప్ప లింగం తెలుసుకోవడానికి కాదన్నారు. యుక్త వయసు లోని అమ్మాయిలు రక్తహీనతకు గురికాకుండ ఉండేందుకు రోజు మధ్యాహ్నం భోజనం తో పాటు బెల్లం చెక్కీ, కోడి గుడ్డు ఇస్తూ రాగి జావ కూడా ఇస్తున్నారని మరియు ప్రతీ గురువారం భోజనం అనంతరం ఐరెన్ ఫోలిక్ ఆసిడ్ మాత్ర కూడా ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. చేతుల శుభ్రత, రతుస్రావ పరిశుభ్రత తప్పనిసరిగా పాటి %శీ%చాలని అన్నారు.సంవత్సరములో రెండుసార్లు నులి పురుగుల నిర్మూలన చేయడం జరుగు తున్నదని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మరియు టోల్ ఫ్రీనంబర్స్ 108



,104, 1098, 181,112,100 మరియు తెలీమానస్ 14416నెంబర్ కు ఫోన్ చేసి మానసిక ఆరోగ్యం గురించి సలహాలు పొందవచ్చు అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006ప్రకారం 18సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయరాదనీ ఈ చట్టాన్ని అతిక్రమించి పెళ్లిళ్లు చేస్తే చట్టం ప్రకారం శిక్షర్హులు అన్నారు. అనంతరం కర పత్రాలు పంపిణీ చేయడం, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమశేఖర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఏ. ఎన్. ఎమ్ లు ఉష, రమాదేవి, ఆశాకార్యకర్త రెడ్డెమ్మ, అధ్యాపకులు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం అన్నారు. నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ బాధ్యతను మంత్రి నారా లోకేష్ కు అప్పగించడం జరిగిందన్నారు.వెంటనే నారా లోకేష్ అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన ఏ పి సచివాలయానికి చేరుకొని, రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. నేపాల్ లోని బాధితులతో మాట్లాడి వారికి నారా లోకేష్ ధైర్యం చెప్పారని, ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా లోకేష్ చూశారని, మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మంత్రి నారా లోకేష్ చాటి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం అండ, సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి నారా లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారని ఆమె వివరించారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశంసించారు.తెలుగువారికిఅండగాప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైందని ఆమె అన్నారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారని, కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి మరువలేనిదన్నారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే వైసీపీ అధినేత జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదని, కనీసం మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శించారు.గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడంలో తండ్రి చూపిన ఆదర్శ బాటలో నారా లోకేష్ నడిచారని ఆమె పొగిడారు.



# సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం (సెప్టెంబర్ 11 )

రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు.తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి



శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయ అవగాహన -బాల్యవివాహాల నివారణపై న్యాయ సేవాధికార సంస్థ సదస్సు

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం



జిల్లాన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆనందనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థుల కు న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ "నల్సా వారి (పిల్లలకు స్నేహపూర్వక చట్టపరమైన సేవలు) పథకం-2024, బాల్య వివాహాల నివారణ, %ూజూూ% చట్టం%-%2012, నల్సా వారి మాధకద్రవ్యాల నిషేధ పథకం-2025" అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చిన్నారులపై జరుగుతున్న దుర్వినియోగాలు, మోసపూరితంగా వారిని అక్రమ కార్యకలాపాలకు వాడుకోవడంపై హెచ్చరించారు. పిల్లలు మంచి-చెడు స్పర్శల గురించి అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని సూచించారు."బాల్యవివాహనిషేధ చట్టం-2006, బాలకార్మిక నిర్మూల న చట్టం-1986" వంటి కీలక చట్టాలను వివరించి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిల్లలకు అంది స్తున్న న్యాయ సేవలను వివరించారు. విద్యార్థులు లేదా తల్లిదండ్రులు న్యాయపరమైన సలహాల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 15100 కు కాల్ చేయవచ్చనితెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. మల్లేశ్వరరావు, ఎమ్.వసంత రాయుడు, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# డ్రైన్లలో వ్యర్థాలు తొలగింపుపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

గుంటూరు, :ఎల్లో సింగం



గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్లలో వ్యర్థాలు తొలగింపుపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నగర ప్రజలు వర్షాల వలన ఏమైనా సమస్య ఎదుర్కొంటే కాల్ చేయడానికి 24 గంటలు అందుబాటులో ఉండేలా నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 08632345103 సిద్దం చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నల్లపాడు రోడ్ అవుట్ ఫాల్ డ్రైన్, శ్రీరామ్ నగర్ రోడ్ ఆక్రమణల తొలగింపు, ఎస్వీఎన్ కాలనీ, విద్యా నగర్ ప్రాంతాలలో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాల వలన లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా వర్షాల వలన సమస్యలు ఉంటే 24 అందుబాటులో ఉండే జిఎంసి కాల్ సెంటర్ కి ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యుత్ అంతరాయం వలన త్రాగునీటి సరఫరాకు సమస్య రాకుండా ఏఈల వారీగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అవుట్ ఫాల్ డ్రైన్లలో వ్యర్థాలు నిలిచే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఎస్వీఎన్ కాలనీ, నల్లపాడు రోడ్ వంటి ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్ట్, రైట్ ల వద్ద ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అలాగే భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించడానికి వార్డ్ సచివాలయాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలన్నారు. రోడ్లపై డంపింగ్ పాయింట్స్ లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.

# ఘనంగా ప్రారంభమైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ వేడుకలు

# స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ



గుంటూరు, ఎల్లో సింగం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిశోధనలో అగ్రగామిగా, అత్యుత్తమ మౌళిక సదుపాయాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందడంలో మాజీ ఉపకులపతుల కృషి ఘనమైనది. 49 వ వ్యవస్థాపన దినోత్సవ వేడుకకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మాజీ ఉపకులపతుల మధుర అనుభవాలను పంచుకున్నారు.

**వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం**

–ప్రొఫెసర్ డి రామకోటయ్య

విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రభుత్వాల ప్రోత్సాహం అవసరం. ఉప కులపతి పదవి ఎన్నో సవాళ్లతో కూడుకొని ఉన్నది. అది అలంకారప్రాయం కాదు. తాను తీసుకువచ్చిన ఆర్థిక స్థిరత్వం ఫలితాలు నేడు కనిపిస్తున్నాయి. తన హయాంలో పెన్షన్ నిధి రూ 10 కోట్ల నుండి రూ 50 కోట్లకు పెరిగిందని వెల్లడించారు.

**యూనివర్సిటీ సొంత భూమిని కాపాడాను**

–ప్రొఫెసర్ సివి రాఘవులు

యూనివర్సిటీ సొంత భూమిని కాపాడటానికి తగిన చర్యలు తీసుకున్నాను. సంబంధిత డాక్యుమెంట్లను తెప్పించి వాటి ఆధారంగా, ప్రాంగణం చుట్టూ రక్షణ గోడను నిర్మించాము. గో గ్రీన్ మూమెంట్ ద్వారా 180 ఎకరాలలో మొక్కలు నాటించాము. ప్రభుత్వము నుండి రూ 30 లక్షలు గ్రాంట్ తెచ్చి మొక్కలు నాటాము.

**సంస్కరణలకు పెద్ద పేట**

–ప్రొఫెసర్ ఎల్ వేణుగోపాల్ రెడ్డి

తన హయాంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. దూరవిద్య కేంద్రం ఏర్పాటు ద్వారా వర్సిటీ ఆర్థిక పరిపుష్టికి దోహద పడింది. విద్యా విధానంలో వార్షిక పరీక్షల నుండి సెమిస్టర్ పరీక్షల విధానం ఆనాడే ప్రారంభమైంది. మొదటిసారిగా నాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించాం.

**జాతీయ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల సరసన నాగార్జున**

–ప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్

దేశంలో 400 యూనివర్సిటీలు సందర్శించాను. అందమైన కట్టడాలు, రూపకల్పన అంశంలో జాతీయ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల సరసన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిలిచింది. విశ్వవిద్యాలయాల లో రాజకీయాలకు ఎట్టి పరిస్థితులలో తావు ఉండకూడదు. తన హయాంలో అవినీతికి తావు లేకుండా నాణ్యమైన భవన నిర్మాణాలు జరిగాయని జరిగాయి.

**సంపద సృష్టికి దూర విద్య కేంద్రం ప్రయోజనకరం**

–ప్రొఫెసర్ వై ఆర్ హరగోపాల్ రెడ్డి

వర్సిటీ ఆర్థిక స్వయం సమృద్ధికి, సంపద సృష్టికి దూరవిద్య కేంద్రం ఎంతో ఉపయోగపడింది. తన హయాంలో దూరవిద్య కోర్సులకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆమోదం లభించింది. విశ్వవిద్యాలయ దూరవిద్య కోర్సులకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆమోదం లభించింది. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అనుబంధ కళాశాలల సహకారం విలువైనది. మెగా డీఎస్సీ మాదిరిగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

***నోబెల్ గ్రహీతలను విద్యార్థులకు పరిచయం చేయాలి***

ప్రొఫెసర్ ఏ రాజేంద్రప్రసాద్

విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాలలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న నోబెల్ అవార్డు గ్రహీతలను పిలిపించి విద్యార్థులకు పరిచయం చేయాలి. తన హయాంలో క్రీడలకు పెద్ద పేట వేసాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో ససింథటిక్ ట్రాక్ నిర్మాణం ద్వారా క్రీడాకారులకు అంతర్జాతీయ సదుపాయాలు కల్పించినట్లు అయింది. క్రీడారంగా ప్రముఖులు పి టి ఉష, కరణం మల్లేశ్వరి, గోపీచంద్ లాంటి విశ్వవిద్యాలయం సందర్శించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు.

# యూరియా కొరత లేదు

- టోకెన్ విధానం ద్వారా ప్రతి రైతుకు యూరియా సరఫరా
- రసాయనిక ఎరువులవాడకాన్ని తగ్గిద్దాం - నానో ఎరువులను అలవాటు చేసుకుందాం
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



కోరుకొండ, ఎల్లో సింగం

జిల్లాలో యూరియా ఎరువుల కొరత లేదని, టోకెన్ విధానం ద్వారా ప్రతి రైతుకు యూరియా సరఫరా జరుగుతోందని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి తెలిపారు. గురువారం సాయంత్రం శ్రీరంగపట్నం ప్యాక్ సొసైటీ లో రైతులతో కలెక్టర్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రైతులు ఎరువుల వాడకంలో శాస్త్రీయ విధానాలు అనుసరించి, అందుకు అనుగుణంగా యూరియా వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. ప్రస్తుతం రైతులు ఒక్కో పంటకు ఎకరానికి 4%–%5 బస్తాల వరకు యూరియాను వాడుతున్నారని, వాస్తవానికి 50 నుండి 60 కిలోల వరకు మాత్రమే మూడు దశల్లో వినియోగిస్తే సరిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధిక ఎరువుల వాడకం భూమి సారవంతతను తగ్గించడంతో పాటు పర్యావరణానికి నష్టం కలిగిస్తోందని తెలిపారు. సాగు ఖర్చులో అధికభాగం ఎరువులకే వెచ్చించడం వల్ల రైతులు ఆర్థిక భారం మోయాల్సి వస్తోందని ఆమె తన అభిప్రాయాన్నీ వ్యక్తం చేశారు. యూరియా కొరత లేదని, టోకెన్ విధానం ద్వారా ప్రతి ఒక్కరికీ యూరియా సరఫరా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

పంటకు అవసరమైన యూరియా మోతాదులో సగ భాగం యూరియా రూపంలో, మిగిలిన సగ భాగం నానో యూరియా రూపంలో వాడాలని సూచించారు. తొలి దశలో యూరియా వాడవచ్చని, తర్వాతి దశల్లో నానో ఎరువులను పిచికారీ, డ్రిప్, డ్రోన్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా వాడితే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని కలెక్టర్ వివరించారు. భూసార పరీక్షా ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడడం వల్ల నేల ఆరోగ్యం కాపాడబడుతుందని, జీవన ఎరువులు, ద్రవ నానో ఎరువులు వాడితే పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని సూచించారు.యూరియా ఎక్కువ వాడితే ఎదుగుదల ఎక్కువగా వస్తుందని, లేదా ఇసుకతో కలిపి వాడితే ప్రయోజనం ఉంటుందని రైతుల్లో ఉన్న అపోహాలు తప్పని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వ్యవసాయ పనుల కోసం వచ్చే కూలీలు తప్పుడు పద్ధతులు అనుసరించడం వల్ల కూడా యూరియా దుర్వినియోగం జరుగుతోందని ఆమె అన్నారు. రైతులతో ముఖాముఖి సమావేశాలు, పొలంబడి కార్యక్రమాలు, ఔట్ రీచ్ ప్రోగ్రామ్‌ల ద్వారా యూరియా వాడకం పట్ల రైతుల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, శ్రీరంగపట్నం ప్యాక్ సొసైటీ అధ్యక్షులు కే.ఎన్.వి. గణపతి స్వామి, రైతులు, ఆర్ఎస్‌కే, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి "ప్రెస్ క్లబ్" ఆధునీకరణ ప్రారంభోత్సవం



తిరుపతి, ఎల్లో సింగం

తిరుపతి "ప్రెస్ క్లబ్" ఆధునీకరణ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, అతిథి ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ కలిసి ఆధునిక భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ%౫% "జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వర్గం. వారి కోసం సకల సదుపాయాలతో రూపుదిద్దుకున్న ఈ ఆధునిక ప్రెస్ క్లబ్ భవనం తిరుపతి నగరానికి గర్వకారణం అవుతుంది. మీడియా సమాజ సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కార మార్గాలను చూపించే శక్తి కలిగిన వృత్తి. జర్నలిస్టులకు ఈ భవనం మరింత స్ఫూర్తిని అందిస్తుంది" అని అన్నారు.గౌరవ అతిథులుగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవి నాయుడు పాల్గొన్నారుఆధునిక ప్రెస్ క్లబ్ భవనం తిరుపతి నగరానికి గర్వకారణం అవుతుంది. మీడియా సమాజ సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కార మార్గాలను చూపించే శక్తి కలిగిన వృత్తి. జర్నలిస్టులకు ఈ భవనం మరింత స్ఫూర్తిని అందిస్తుంది" అని అన్నారు.గౌరవ అతిథులుగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవి నాయుడు పాల్గొన్నారు..ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షులు మురళి, ఉపాధ్యక్షులు ప్రకాష్ బాబు, లావణ్య కుమార్, కార్యదర్శి బాబు చందు, కోశాధికారి చంద్రబాబు, సంయుక్త కార్యదర్శులు జగదీష్ కుమార్, యమునాథ్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మౌలాలి, సుధీర్ కుమార్, రాజశేఖర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కో-ఆప్షన్ సభ్యులు ఎన్. సుబ్రమణ్యం, ఎన్. గోపీనాథ్, ఎస్. గోపాలకృష్ణయ్య తో పాటు టీటీడీ అధికారులు చీఫ్ ఇంజనీర్ సదానందం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.వి.ఎన్. గోపాలగౌడ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్ పై అవగాహన కార్యక్రమం

గుంటూరు, ఎల్లో సింగం

మిషన్ శక్తి సంకల్పం భాగంలో రెండవ తారీకు నుండి 12వ తారీకు వరకు జరుగు కార్యక్రమాల్లో భాగంగా మంగళగిరి ప్రాజెక్ట్ , తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం సెక్టర్ పరిధిలో వడ్డేశ్వరం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు ఈరోజు 9 ,10 తరగతిలో పిల్లలకు %జూశీఎంశీ% మరియు న్యూట్రిషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య కి సంబంధించి, టోల్ ఫ్రీ నెంబర్ల గురించి, పౌష్టికాహారాన్ని గురించి జంక్ ఫుడ్ యొక్క నష్టాలను , బాల్యవివాహల వల్ల కలుగు దుష్పరిణామాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సఖి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి శాంతి భూషణ గోపి, మంగళగిరి సీడీపీఓ %ఎ% సరితా గారు స్కూల్ హెచ్ఎం జోజప్ప గారు, , మహిళా సంరక్షణ అధికారి శ్రీమతి కిరణ్మయి garu ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి %స్త్ర% విజయలక్ష్మి గారు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ NTR నగర్(న్యూ రాజరాజేశ్వరీ పేట) నందు

# వైద్య శిబిరం



విజయవాడ ఎల్లో సింగం

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం NTR నగర్(న్యూ రాజరాజేశ్వరీ పేట) నందు వైద్య శిబిరంలో ఉన్న డయేరియా బాధితులను పరామర్శించడానికి విచ్చేసిన మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ. పొంగూరు.నారాయణ గారు మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ ,ప్రభుత్వ విప్ శ్రీ. బొండా.ఉమామహేశ్వర రావు గారు, ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు గారు ఈ సందర్భంగా మంత్రి వర్యులు పి. నారాయణ గారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంటింటికి సర్వే చేశాం సమస్య ఎందుకు వచ్చింది అనేది గుర్తిస్తున్నాము,ఎక్కడా ప్రాణ నష్టం లేదు,వదంతులు నమ్మవద్దు, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ,బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి తెలుపుతూ డయేరియా కేసులపై వివరాలు తెలుసుకున్నారు. సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు మాట్లాడుతూ ఇప్పటికే చాలా మందికి వాంతులు,విరేచనాలు తగ్గి ,మరి కొంత మంది హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యారు.డ్రైన్ వాటర్ ఎక్కడైనా తాగునీటి పైపు లైన్లో కలుస్తుందేమో అని పరీక్షిస్తున్నాం, నీటి శాంపిల్స్ పరీక్షించాము ఎలాంటి సమస్య లేదని తేలింది . వైద్యశిబిరం లో ఉన్న బాధితులందరి ఆరోగ్యం ఎలా ఉంది అని పరిశీలించి వారికి భరోసానిస్తూ కొంతమంది విపక్ష సభ్యులు కావాలని వదంతులు సృష్టించి ప్రజలను గందరగోళానికి గురయ్యేలా చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు, ఆరోగ్యశాఖ అధికారులు,వైద్య సిబ్బంది ,ప్రజా ప్రతినిధులు , డివిజన్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ తో ఎమ్మెల్యే బేబినాయన భేటీ..



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన విజయనగరం జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ తో కలెక్టర్ ఛాంబర్ లో గురువారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన కలెక్టర్ డా బి ఆ ర్ అంబేద్కర్ బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పలు అంశాలను గురించి కూడా ఇరువురు చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి "స్ఫూర్తి పథం" కార్యక్రమం ప్రారంభం

**- చిన్నారుల బంగారుభవిష్యత్తుకై జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి వినూత్న ఆలోచన**

**- రామకృష్ణ మిషన్‌సహకారంతో 20వ తేదీ నుంచి ప్రతిశనివారం స్ఫూర్తిదాయక ప్రసంగాలు**

**-వివేకానంద చికాగో ప్రసంగం రోజునీ పురస్కరిం చుకుని విద్యార్థులతో వెబ్ ఎక్స్ ద్వారా కలెక్టర్ ముఖాముఖి**



రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి "స్ఫూర్తి పథం" అనే వినూత్న కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 213 ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పి ప్రశాంతి ముఖాముఖి మాట్లాడి, సందేశం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, క్రమశిక్షణ, స్థితప్రజ్ఞత, విశాల దృక్పథం, సామాజిక స్పృహను పెంపొందించ డానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ల వల్ల చదువుపై దృష్టి తగ్గడం, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో స్వామి వివేకానంద బోధనలు విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తాయని చెప్పారు. "బలమే జీవనం, బలహీనతే మరణం" అన్న వివేకానంద సందేశాన్ని గ్రహించి విద్యార్థులు బలహీనతను వదిలి ధైర్యంతో, లక్ష్య సాధనతో ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణతో వ్యక్తిగతం, సామాజిక జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలు చేయవచ్చని కలెక్టర్ ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రామకృష్ణ మిషన్ స్వామి పరిజ్ఞేయానందజీ , మహారాజ్ , స్వామి సేవ్యానందజీ మహారాజ్ లకు ప్రసంగించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు రూప కల్పన చేసి, అలాగే నెల రోజులుగా ఈ కార్యక్రమం కోసం కృషి చేసిన రామకృష్ణ మిషన్ అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ, కార్యదర్శి స్వామి శ్యావియానంద మహారాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు లను కలెక్టర్ అభినందించారు. "స్ఫూర్తి పథం" కార్యక్రమంలో భాగంగా 20వ తేదీ నుంచి ప్రతి శనివారం రామకృష్ణ మిషన్ స్వామీజీలు విద్యార్థులకు స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రామకృష్ణ మిషన్ అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, కార్యదర్శి స్వామి సేవ్యానందజీ మహారాజ్, జిల్లా పాఠశాల విద్యాధికారి డి. వాసుదేవరావు, జిల్లాలోని 213 పాఠశాలల విద్యార్థులు వెబ్ ఎక్స్ ద్వారా పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారాన్ని నిర్దేశిత గడువు మేరకు చేపట్టాలి



గుంటూరు, ఎల్లో సింగం

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వార్డ్ సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందించే ప్రభుత్వ సేవలను, అర్జీల పరిష్కారాన్ని నిర్దేశిత గడువు మేరకు చేపట్టాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర నగర్ లోని 115, 116 వార్డ్ సచివాలయాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ కార్యదర్శులు సచివాలయం పరిధిలో ప్రజలకు భాధ్యతగా ప్రభుత్వ సేవలు అందించడంలో అంకిత భావంగా ఉండాలన్నారు. రికార్డ్ నిర్వహణ పక్కాగా ఉండాలని, ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రధానంగా పిజిఆర్ఎస్ వంటి గ్రీవెన్స్ అర్జీలకు ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. అడ్మిన్ కార్యదర్శులు అవసరమైతే ఇతర కార్యదర్శుల తోడ్పాటు తీసుకొని నూరు శాతం ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రాజవోలు రైతు సేవా కేంద్రంలో ఔట్ రీచ్ కార్యక్రమం



రాజమహేంద్రవరం రూరల్,

రాజవోలు రైతు సేవా కేంద్రంలో గురువారం నిర్వహించిన ఔట్ రీచ్ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు మాట్లాడుతూ , జిల్లాలో యూరియా సరఫరా సమృద్ధిగా ఉందని, కొరత ఉన్నదన్న భావన కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. రైతులు ఎరువులను అవసరానికి మించి నిల్వ చేసుకోవడం వలన ఇతరులకు అందకపోవడం జరుగుతోందని తెలిపారు. ఎకరాకు 50 నుండి 60 కిలోల యూరియాతో సరిపోతుందని, అవసరానికి మించి వాడకూడదని రైతులకు సూచించారు. రైతులకు సక్రమంగా ఎరువులు అందించేందుకు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి ఒక వినూత్న ఆలోచనతో ముందుకొచ్చారని, వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో ఉన్న 5%-%6 రైతు సేవా కేంద్రాల ద్వారా, ఆయా ప్రాంతాల సాగు విస్తీర్ణం ఆధారంగా రైతులకు టోకెన్లు ఇచ్చి ఎరువులు పంపిణీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : జడ్పీ చైర్ పర్సన్




మచిలీపట్నం, ఎల్లో సింగం

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జడ్పీ చైర్పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, ఎస్ ఇలాక్కియా, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, ఎంపీపీలు, జడ్పిటిసిలతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు పాల్గొన్నారు. తొలుత స్థానిక జడ్పీ సమావేశపు మందిరంలో స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి.జడ్పీ కన్వెన్షన్ హాల్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా వ్యవసాయం, విద్య, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్ తదితర శాఖల పనుల పురోగతి, సమస్యలపై సమీక్షించారు. ఈ క్రమంలో పలువురు సభ్యులు అనేక ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కరించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో జరిగే వివిధ అభివృద్ధి పనుల్లో పార్టీలకతీతంగా సభ్యులందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు.సమావేశంలో మొదటిగా వ్యవసాయ శాఖపై జరిగిన సమీక్షలో పలువురు సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాలలో సకాలంలో యూరియా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులు సాగు చేసిన విస్తీర్ణం ఆధారంగా యూరియా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in